

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 34.0
కనిష్ఠం : 25.0

## పొగాకు అధరహో

- వర్జీనియా కిలో రూ.418
- ఆల్‌టైమ్ రికార్డు ధర

■ లోపలి పేజీలో..

# రెండోసారీ..!

- బార్‌లకు దరఖాస్తులు నిల్
- 14న ముగియనున్న గడువు
- మళ్లీ పెంచేందుకు కసరత్తు

ఏలూరు,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి):జిల్లాలో తొమ్మి ది బార్‌ల ఏర్పాటుకు లైసెన్సుల జారీ కోసం రెండోసారి దరఖాస్తులు ఆహ్వానించినా స్పందన కానరాలేదు. ఈ నెల రెండో తేదీన గడువును ఈనెల 14వ తేదీ వరకు పెంచుతూ దరఖాస్తుల స్వీకరణకు ఎక్సైజ్ అధికారులు అవకాశం ఇచ్చారు. అయినా ఎవ్వరు ముందుకు రాలే దు. ఆదివారంతో ఈ గడువు ముగియనుంది. ఏలూరు లో 8, జంగారెడ్డిగూడెంలో ఒక బార్‌కు ఎవరు దర ఖాస్తు చేయలేదు. దీంతో మరో మూడు రోజులు గడువు ఇచ్చే యోచనలో ఎక్సైజ్‌శాఖ ఉన్నట్లు సమాచారం.

## ఉపకార వేతనాలు రెన్యువల్

ఏలూరు రూరల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల ఉపకార వేతనాల కోసం 2025-26 విద్యా సంవత్సరమునకు సంబంధించి 25,099 మంది రెన్యువల్ విద్యార్థులకు గాను 22,142 మంది విద్యార్థులను రెన్యువల్ చేశామని జిల్లా సాం ఘిక సంక్షేమ అధికారి వై.విశ్వమోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇంకా 2,498 మంది విద్యార్థులను రెన్యువల్ చేయాల్సి ఉందన్నారు. రెన్యువల్ చేసిన వారిలో 2,000 మంది విద్యార్థులకు కళాశాలల్లో బయోమెట్రిక్ పెండిం గ్‌లో ఉన్నాయని, వారిని వెంటనే కళాశాలలో బయోమె ట్రిక్ వేసి ప్రిన్సిపాల్ ఓటీపీ పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల గ్రామ/వార్డు సచివాలయాల్లో ఐదు స్టెప్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఫ్రెష్ రిజిస్ట్రేషన్ , ప్రిన్సిపాళ్ల లాగిన్స్‌లో బయోమెట్రిక్, ప్రిన్సిపాల్ ఓటీపీ విద్యార్థుల హాజరు నమోదు పెండింగ్స్ సెప్టెంబరు 30వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు.

## 15,16వ తేదీల్లో కలెక్టర్ల సదస్సు

ఏలూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్ర బాబు నాయుడు ఈనెల 15,16వ తేదీల్లో నాలుగోసారి కలెక్టర్ల సదస్సును నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమ అంశాలపై నివేదికలు సమర్పించేందుకు కలెక్టర్ వెట్రిసెల్వి కసరత్తు ఆరంభించారు. రెండురోజుల పాటు జరిగే ఈ సదస్సుకు అజెండా ఇంకా ఖరారు కాలేదని కలెక్టరేట్ వర్గాలు చెబు తున్నాయి. ప్రధానంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు, స్మార్ట్ కార్డులు, ఫ్రీహోల్డ్ భూములు, భూముల రీ సర్వే, ఇళ్ల నిర్మాణాలపై, వ్యవసాయం, ఇతర అనుబంధ రంగాల్లో జీడీపీ వృద్ధిరేటుపైనే సదస్సులో ప్రధానంగా చర్చ సాగు తోంది.ఈసారి ప్రత్యేకించి పీ-4 కార్యక్రమంపై సమీక్ష కీలకంగా జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## ఏలూరు చేరిన పెయ్యేరు పంచాయితీ

ముదినేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెయ్యేరు పంచాయతీపై ఆరోపణలకు సంబంధించి చేపట్టిన విచా రణ ఏలూరు చేరింది. ఈ పంచాయతీలో పరిపాలన, ఆర్థిక పరమైన అంశాల్లో అవకతవకలు చోటు చేసుకు న్నాయని, గత పదేళ్లలో పంచాయతీ నిధుల విని యోగంపై సమగ్ర విచారణ చేయాలని, ఆ గ్రామస్థులు పలువురు కలెక్టర్ ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో విచారణకు ఉత్తర్వులు జారీ చేస్తూ డివిజనల్ పంచాయతీ అధికారి అమ్మాజీని విచారణ అధికారిగా నియమించారు. ఈనెల 10న డీఎల్‌పీవో విచారణ ప్రారంభించారు. పదేళ్ల రికార్డుల పరిశీలన డీఎల్‌పీవో తన కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులకు అప్పగించారు. పంచాయతీ రికార్డులు, పనుల నిర్వహణకు సంబంధించి ఎం.బుక్‌లు, నగదు పుస్తకాలను స్వాధీనం చేసుకుని వాటిని సమగ్రంగా పరిశీలించేందుకు ఏలూరు డీఎల్‌పీవో కార్యాలయానికి తరలించారు. రికార్డుల తనిఖీలు నిర్వహించిన అనంత రం వ్యయానికి సంబంధించిన పనులను పంచాయతీ పరిధిలో పరిశీలిస్తామని డీఎల్‌పీవో తెలిపారు. పంచా యతీలో రూ.37 లక్షల నిధుల దుర్వినియోగం జరిగింద ని ఇటీవల డీపీవో అనూరాధ నిర్ధారించి సర్పంచ్‌కు, అప్పటి కార్యదర్శికి నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నిర్వహిస్తున్న సమగ్ర విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గోల్డ్ రష్!

## రూ..లక్ష దాటేసి పరుగు

- రోజు రోజుకు ఆల్‌టైం రికార్డులు
- సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన
- మరింత పెరుగుతుందన్న భయంతో కొనుగోళ్లు
- గతంలో పెట్టుబడులు పెట్టిన వారంతా జోష్
- వెండి ధరదీ అదే దూకుడు





నరసాపురం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : భీమవరం పట్టణానికి చెందిన ఓ వ్యాపారవేత్త రియల్ ఎస్టేట్‌లో జోష్ లేకపోవడంతో గతేడాది ఆగస్టు నెలలో రూ.51 లక్షలు పెట్టి 800 గ్రాముల ఆర్నమెంట్ బంగారం కొనుగోలు చేశాడు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఆ బంగారాన్ని విక్రయించగా రూ.81 లక్షలు వచ్చింది. అంటే ఏడాదిలో రూ.30 లక్షల లాభాన్ని చూశాడు. గత ఏడాదిలో పసిడి కొనుగోలు చేసిన వారంతా లక్షాధికారులయ్యారు.గత ఐదేళ్ల నుంచి బంగారం కొనుగోలు చేసిన వారంతా మంచి లాభాలు చూశారు. కేవలం ఏడాది కాలంలోనే బంగారం ధర గ్రాముకు రూ.4 వేలు చొప్పున పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ తొమ్మిది నెలల కాలంలో పసిడి ఆల్‌టైం రికార్డులను క్రాస్ చేసింది. రోజు రోజుకు పరుగులు తీస్తోంది.

### బంగారం బాటలోనే వెండి

పసిడికి వెండి పోటీ పడింది. ఈ ఏడాది జనవరిలో కేజీ రూ.92 వేలు పలికింది. జూన్‌లో రూ 1.10 లక్షలు, జూలైలో రూ 1.11 లక్షలు, ఆగస్టులో రూ 1.1 లక్షలు ఉన్న వెండి ధర నేడు రూ 1.30 లక్షలకు చేరింది. ఈ లెక్కన వెండి మీద పెట్టుబడులు పెట్టిన వారంతా లక్షల్లో సంపాదించారు. ప్రస్తుతం ఈ ధర దిగడం లేదు. రోజు రోజుకు పరుగులు తీస్తూనే ఉంది. త్వరలో కేజీ రూ.2 లక్షలు చేరుతుందన్న ఊహాగానాలు మార్కెట్‌లో జోరుగా వినిపిస్తున్నాయి.

### పెరుగుదలకు కారణాలు ఎన్నో..

పసిడి, వెండి ధరలు పెరుగుదలకు అనేక కారణాలు వినిపిస్తున్నాయి. ఇజ్రాయిల్, గాజా, ఇరాన్‌ల మధ్య యుద్ధం, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ప్రభావం తదితర కారణాలతో పసిడి ధర రోజు రోజుకు పరుగులు తీస్తోంది. ప్రస్తుతం కొన్ని దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు నెలకొనడంతో డాలర్ ప్రభావం తగ్గి పసిడికి డిమాండ్ పెరుగుతుందన్న భావన ప్రపంచ దేశాల్లో నెలకొంది. ఈ కారణంగా గత కొంతకాలంగా పసిడి నిల్వలు పెంచుకునేందుకు అన్ని దేశాలు పోటీ పడుతున్నాయి. మదుపుదారులు కూడా పసిడి వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ ప్రభావంతో పసిడి ధర మెట్టు దిగడం లేదు. త్వరలో గ్రాము బంగారం రూ.15 వేలకు చేరుతుందన్న ఊహాగానాలు కూడా జోరందుకున్నాయి.

### సామాన్య, మధ్య తరగతి ప్రజలే కొనుగోళ్లు

కొంతకాలం నుంచి సామాన్య, మధ్య తరగతి ప్రజలు పసిడి ధర తగ్గుతుందని ఎదురుచూస్తూ వచ్చారు. ఏడాది జనవరి నుంచి ధర ఎక్కడా మెట్టు దిగలేదు. రోజురోజుకు దూసుకు పోతుండటంతో భవిష్యత్‌లో పసిడి కొనలేమన్న భావన వీరిలో నెలకొంది. దీంతో గత రెండు నెలల నుంచి మార్కెట్‌లో ఈ వర్గ ప్రజలే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. స్తోమతను బట్టి సూత్రాలు, నల్లపూసలు, ఉంగరాలు, చైన్లు, గాజులు వంటి వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు పిల్లల పెళ్లిల్లు దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కొద్ది కొద్దిగా కొనడం మొదలు పెట్టారు. దీంతో కొన్ని రోజుల నుంచి జిల్లాలోని జ్యూయలరీ షాపుల్లో వీరి సందడే. ఇక వివాహాలు, ఇతర శుభ కార్యక్రమాలకు గతంలో పెద్ద వస్తువుల్ని కొనేవారు. అయితే ధర పెరగడంతో అవసరమైన వస్తువులనే కొనుగోలు చేస్తున్నారు.

### బడా బాబుల్లో జోష్

ధర పెరగడం బడా బాబుల్లో జోష్ నెలకొంది. ధర పెరుగుతుందన్న ముందుచూపుతో చాలామంది బంగారంపై పెట్టుబడులు పెట్టారు. కొందరు 100 గ్రాముల చొప్పున బిస్కెట్‌లు కొన్నారు. మరికొందరు 50 నుంచి 70 కాసుల మధ్య వడ్డాణం వంటి వస్తువుల్ని తయారు చేయించుకున్నారు. ప్రస్తుతం ధర రూ.లక్ష దాటడంతో వీరందరిలో జోష్ నెలకొంది. పెట్టిన పెట్టుబడుల్లో 30 నుంచి 40 శాతం వరకు లాభాలను చూశారు.

**తొమ్మిది నెలల కాలంలో ధరలు ఇలా..**

| | బంగారం (పది గ్రాములు రూ.) 24 క్యారెట్ | ఆర్నమెంట్ | వెండి (కిలో రూ.) |
|---|---|---|---|
| జనవరి | 7,940 | 7,305 | 90,000 |
| ఫిబ్రవరి | 8,500 | 7,820 | 97,000 |
| మార్చి | 8,820 | 8,110 | 97,000 |
| ఏప్రిల్ | 9,350 | 8,600 | 1,04,000 |
| మే | 9,690 | 8,915 | 97,000 |
| జూన్ | 9,680 | 8,905 | 1,01,000 |
| జూలై | 9,720 | 8,940 | 1,10,000 |
| ఆగస్టు | 10,040 | 9,240 | 1,16,000 |
| సెప్టెంబరు | 11,350 | 10,440 | 1,33,000 |

### పెద్ద వస్తువులకు డిమాండ్ తగ్గింది



గతంలో పెళ్ళిల్లు, ఇతర శుభ కార్యాలకు పెద్ద వస్తువులు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ధర పది గ్రాములు లక్ష దాటడంతో అంతా చిన్న వస్తువులతో సరిపెట్టుకుంటు న్నారు. గతంలో 50 నుంచి 60 కాసులతో వడ్డాణం చేయించుకునే వారు నేడు 20 నుంచి 30 కాసులతో సరిపెడుతున్నారు. వస్తువులు కూడా 3 నుంచి 5 కాసుల మధ్యే చేయించుకుంటున్నారు.

**- అజిత్ కుమార్ జైన్, జిల్లా బులియన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు**

### వెండి వస్తువులకు పెరిగిన డిమాండ్



వెండి ధర రూ.లక్ష దాటడం ఇంకా పెరుగుతుందన్న ఊహా గానాలతో మధ్య తరగతి కుటుంబాలు వెండిని కొనేందుకు పోటీ పడుతున్నాయి. ముంద స్తుగా పిల్లలు పెళ్ళిళ్ల, ఇతర కార్యక్రమాల కోసం కొనుగోలు చేసి దాచిపెడుతున్నారు. కంచాలు, చెంబు, గ్లాసులు వంటి వస్తువులు ఎక్కువగా అమ్మకాలు జరుగు తున్నాయి. ధర పెరిగినా డిమాండ్ తగ్గడం లేదు.

**- రాజు, జ్యూయలరీ షాపు మేనేజర్**

### సామాన్య, మధ్య తరగతి ప్రజలు కొనలేరు



ఏడాదిలో పసిడి ధర ఊహించనంతగా పెరిగింది. గత ఏడాది డిసెంబర్‌లో ధరను చూసి భయపడ్డాం. నేడు ఆ ధరకు 40 శాతం పెరిగింది. ఇంకా పెరుగుతుందని వ్యాపారులు చెపుతున్నారు. ప్రస్తుతం గ్రాము ఆర్నమెంట్ కొనాలంటే రూ.11 వేలు చేతిలో పెట్టుకోవాలి. రెండు గ్రాముల వస్తువులు కొనాలంటే రూ.25 వేలు ఉండాలి. ధర ఇంకా పెరిగితే రానున్న రోజుల్లో సామాన్య మధ్య తరగతి ప్రజలు పసిడిని కొనలేని పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం అత్యవసరం అయితే తప్ప బంగారం వైపు చూడటం లేదు.

**-రత్నకుమారి, గృహిణి**




## కొత్త జాతీయ రహదారి ఏర్పాటుకు చర్యలు : ఎంపీ

ఏలూరు,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): 'జిల్లాలో జంగారెడ్డి గూడెం- ఏలూరు రోడ్డు అధ్వానంగా ఉన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టండి. ఈ మార్గంలో కొత్త జాతీయ రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో మంజూరైన ఆర్వోబీ, అండర్ పాస్‌ల నిర్మాణాలను డిసెం బరు నాటికి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసు కోండి' అంటూ జిల్లా అధికారులను, రైల్వే అధికారులను ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ ఆదేశించారు. కలెక్ట రేట్‌లో జిల్లా అభివృద్ధి, సమన్వయ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆధునికీకరించిన ఏలూరు రైల్వేస్టేషన్‌ను నవం బరులో ప్రారంభించేందుకు తేదీలను ఖరారు చేయాలని సూచించారు. కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైను డీపీఆర్ తయారవుతున్న నేపథ్యంలో (మిగతా 8వ పేజీలో)

# నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే..

- నియోజకవర్గ ప్రజల డిమాండ్
- మంత్రి కార్యాలయం ప్రతిపాదనలు

(నూజివీడు - ఆంధ్రజ్యోతి)

ప్రజల అభిప్రాయాలను, సౌలభ్యాన్ని పట్టించుకోకుండా గత ప్రభుత్వం చేసిన జిల్లాల విభజన పట్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొన్న విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా జిల్లాల విభజనను సరిచేస్తామని నాడు కూటమి నేతలు చెప్పడమే కాక, ఇప్పుడు ప్రభుత్వపరంగా చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కొన్ని పత్రికల్లో ఏలూరు జిల్లాలో కలిసిన కైకలూరును కృష్ణా జిల్లాలో కలపడానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు నుంచి ప్రతిపాదనలు వచ్చినట్టు వార్తలు వచ్చాయి.ఈ జిల్లాల సవరణ ప్రతిపాదనలో నూజివీడు నియోజకవర్గం గురించి లేకపోవడంతో నియోజకవర్గ ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.

ఎన్నికలకు ముందు తెలుగుదేశం అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండుసార్లు నూజివీడు వచ్చినప్పు డు స్థానిక ప్రజలు నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ఆయనకు విజ్ఞప్తి చేయగా ప్రభుత్వంలోకి రాగానే చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. వచ్చే జనవరి నుంచి జనగణన ప్రారంభం కానుండడంతో అప్పుడు జిల్లాల విభజన కుదరదని, అందుకే డిసెంబరు నెలాఖరులోగా జిల్లాల విభజన, మార్పులు, చేర్పులు చేయాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలు స్తోంది. ఈ నేపథ్యంలో నూజివీడు మార్పు ప్రతి పాదన స్థానిక ప్రజా ప్రతి నిధుల దృష్టిలో లేకపోవడం పట్ల నియోజకవర్గ ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.

**ప్రతిపాదనలు పంపుతున్నాం..**

ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి కార్యాలయాన్ని సంప్రదించగా 'నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలనే ప్రతిపాదనను శుక్రవారం కార్యాలయం నుంచి మంత్రివర్గం ఉపసంఘం సభ్యులకు, కలెక్టర్‌కు పంపుతున్నాం' అంటూ కార్యాలయ అధికారులు తెలిపారు.

## వాడీ వేడిగా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

- ప్రొటోకాల్ ఉల్లంఘన, అధికారుల గైర్హాజరుపై ధ్వజం


## ఆక్వా రైతుల సమస్యలకు చెక్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- ఉత్సాహంగా శోభాయాత్ర



■ లోపలి పేజీలో..

# వెలుగు నిధులు.. కైంకర్యం!



- సీతారాంపురంలో బుక్ కీపర్ చేతివాటం
- రూ.60 లక్షలకు పైగా పక్కదారి?
- లబోదిబోమంటున్న మహిళా గ్రూపుల సభ్యులు
- విచారణ చేపట్టిన అధికారులు

(నూజివీడు - ఆంధ్రజ్యోతి)

రెక్కాడితేకాని డొక్కాడని పేద మహిళలు మహిళా సంఘాలుగా ఏర్పడి, తమ ఆర్థిక స్వాలంబన కోసం చిన్నమొత్తాలు పొదుపు చేసుకుంటూ వెలుగు పథకం అండగా, ముందడుగు వేయాలని ప్రయత్నించారు. అయితే ఆ మహిళలకు ఆసరాగా నిలిచి ఖర్చులు, రుణాల మంజూరు తీర్మానాలు తదితరాలను నిర్వహించే బుక్‌కీపరు మహిళా సంఘాల నిధులను పక్కదారి పట్టించిన ఘటన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం సీతారాంపురంలో వెలుగుచూసింది. వివరాలివి..

సీతారాంపురంలో 38 మహిళా సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలకు సంబంధించి అదే గ్రామానికి చెందిన భార్గవి బుక్‌కీపర్‌గా వ్యవ హరిస్తోంది. మహిళా సాధికారిక రుణాలతో పాటు స్త్రీనిధి తదితర రుణాల మంజూరు, చెల్లింపులను ఆమె నమోదు చేస్తూ ఉండేది. ఈ క్రమంలో మహిళా సంఘాల్లోని మహిళలు నిరక్షరాస్యత, బ్యాంకుకు వెళ్లలేని పరిస్థితుల నేపథ్యంలో మహిళా సంఘాలు చెల్లించాల్సిన నగదును తానే బ్యాంకుల్లో జమ చేసేది. ఈ క్రమంలో ఒక్కో మహిళా సంఘానికి సంబంధించి ఒకనెల కట్టి మరోనెల కట్టకుండా ఆ నిధులను ఆమె కైంకర్యం చేసిందని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఏడాదిగా ఆమె నిధులను బ్యాంకుకు జమ చేయకుండా రూ.60 లక్షలకు పైగా నగదును పక్కదారి పట్టించిందని ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాలు పూర్తిగా డిఫాల్ట్ అవ్వకుండా నెల విడిచి నెల జమ చేస్తూ సంఘాల సభ్యులను బ్యాంకుకు వెళ్లనివ్వకుండా నమ్మబలికేది. ఆగిరిపల్లి మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు బదిలీ అయ్యి నూతన ఏపీఎం బాధ్యతలు స్వీకరించడంతో రుణాల వసూళ్లు, చెల్లింపులను ఆమె పరిశీలించగా సీతారాంపురానికి చెందిన మహిళా సంఘాల చెల్లింపుల్లో భారీ తేడాలు కనిపించడంతో ఆమె మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై ఆరా తీశారు. దీంతో సభ్యులు చెల్లించిన సొమ్మును బుక్‌కీపర్ బ్యాంకులో జమ చేయకుండా కైంకర్యం చేసిన విషయం వెలుగు చూసింది. బాధితులు 'ఆంధ్రజ్యోతి'ని ఆశ్రయించి వివరాలు తెలిపారు. దీనిపై ఆగిరిపల్లి వెలుగు అధికారులను వివరణ కోరగా ప్రాథమికంగా సొమ్మును దారి మళ్లించినట్టు నిర్ధారణ అయిందని, పూర్తిస్థాయిలో విచారణ నిర్వహి స్తున్నామని అధికారులు తెలిపారు. కాగా స్త్రీనిధి ఖాతాలో రూ.13 లక్షల వరకు కైంకర్యం అయినట్టు తెలుస్తోంది. ఇక మిగిలిన పద్దుల్లో ఎంత నగదు గోల్‌మాల్ అయిందనేది పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు బుక్‌కీపర్ భార్గవి కుటుంబం దాదాపు పదిరోజుల నుంచి గ్రామం విడిచి వెళ్లడంతో మహిళా సంఘాల సభ్యు ల్లో ఆందోళన నెలకొంది. కాగా నిధుల కైంకర్యంపై ఎటువంటి కేసు నమోదు కాలేదు.

# విద్యుత్ బకాయిలు.. రూ.355.24 కోట్లు!

- అగ్రస్థానం స్థానిక సంస్థలదే..
- వసూళ్లపై ఏపీఈపీడీసీఎల్ ప్రత్యేక డ్రైవ్

ఏలూరుసిటీ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి):విద్యుత్ సంస్థ బలోపేతం చెందాలంటే బకాయిల వసూళ్లు త్వరితగతిన పూర్తి కావాలి. అయితే బకాయిలు పేరుకుపోతుంటే విద్యుత్ సంస్థ మనుగడ కష్టతర మవుతోంది. సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారు ఒక నెల బిల్లు కట్టకపోతేనే అపరాధ రుసుం వేసి వసూలు చేస్తారు. కాని ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలకు సంబంధించి బకాయిలు రోజురోజుకి పెరిగిపోతున్నా విద్యుత్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. జిల్లాలో విద్యుత్ బకాయిలు రూ.355.24 కోట్ల వరకు ఉన్నట్టు ఆ శాఖ నివేదికలు చెబుతున్నాయి.

### స్థానిక సంస్థల్లో మొండి బకాయిలు..

జిల్లాలో విద్యుత్ బకాయిల్లో ఒక్క స్థానిక సంస్థలకు సంబంధించి రూ.325.18 కోట్లు వసూలు కావాల్సి ఉంది. పంచాయతీల నుంచి రూ.291.82 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రూ.31.18 కోట్లు, మునిసిపాలిటీల నుంచి రూ. 1.07 కోట్లు, ఎన్టీఆర్ సుజ ల పథకం నుంచి రూ.1.10 కోట్లు వరకు విద్యుత్ బకాయి లు ఉన్నాయి. మిగిలిన ప్రభుత్వ శాఖల నుంచి రూ. 30.05 కోట్లు వరకు బకాయిలు వసూళ్లు ఉంది. వీటిలో పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి రూ. 16.49 కోట్లు రెవెన్యూ శాఖ నుంచి రూ. 2.99 కోట్లు, మెడికల్ అండ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ నుంచి రూ2.84 కోట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ నుంచి రూ.1.23 కోట్లతో (మిగతా 8వ పేజీలో)

**బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి**

విద్యుత్ బకాయిలు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే మొండి బకాయిలు ఉన్న సంస్థలకు నోటీసులు జారీ చేసి వసూలు చేస్తు న్నాం. స్థానిక సంస్థల నుంచి బకాయిలు వసూలు చేయడానికి విద్యుత్ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయిల వసూళ్లకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి.

**- పి.సాల్మన్‌రాజు, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్**


## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము

పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు- పిన్ 534002
ఫోన్:08812-231454,email:ceowgdist@gmail.com

### షార్టు టెండరు నోటీసు

ఆర్.సి.నెం.సి1/3170/2025 తేది: 12.09.2025

ఏలూరు జిల్లాలో గల డివిజనల్ అభివృద్ధి అధికారుల కార్యాలయములు,ఏలూరు, జంగారెడ్డిగూడెం నందు ఈ దిగువ పేర్కొనిన విధముగా అవసరమగు మరమ్మత్తులు, ఫర్నిచర్ మరియు ఇతర మౌలిక సదుపాయములు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది. చెల్లించవలసిన ధరావత్తు రూ.25,000/- మరియు ధరఖాస్తు విలువ రూ.1,000/-

**Peripherals to all the DDO Offices in Eluru District**

| S.No | Name of the Item | Manual | Total Quantity for seven (07) DDO Officer | Quantity for each DDO Officer |
|---|---|---|---|---|
| 1 | Genting Malaysian Boss Table 1.6M | OF0065-1.6 | 5 | 1 |
| 2 | Genting Malaysian Boss Shelf 2 DR | BS6605 - 2 | 5 | 1 |
| 3 | Penang Malysian Boss Table 1.6M V2 | OF2022300 2-1.6 | 10 | 2 |
| 4 | CR 44MR Texas American Leatherette Office Chair | CR44MR | 5 | 1 |
| 5 | CR 7904 Melaka Malaysian file Cabinet | CR7904 | 5 | 1 |
| 6 | BS6606 Genting Malaysian file Cabinet | BS6606 | 5 | 1 |
| 7 | CR8019 Tivoe italian Visitor Chair V4 | CR8019 V4 | 50 | 10 |
| 8 | OF7802 1.2 Latina Italian Office Table 1.2M | OF782.1.2 1.2M | 15 | 3 |
| 9 | Plastic Chair (Two Hands) | Nilkamal Heritage Model | 150 | 30 |

టెండరు ధరఖాస్తులు, నియమ నిబంధనలు, షరతులు మరియు అవసరమగు సమాచారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము నందు ది.15.09.2025 నుండి 17.09.2025వరకు కార్యాలయపు పనివేళల యందు పొందవచ్చును. టెండరు పాల్గొనగోరు అభ్యర్థులు ది.17.09.2025వ తేది సాయంత్రం గం.3.00లోపు నిర్ణీత ధరావత్తు సొమ్ము ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.ప్ర.ప ప.గో.జిల్లా, ఏలూరు వారి పేర డిమాండ్ డ్రాఫ్టులతో సీల్డు టెండర్లు జి.ప్ర.ప.కార్యాలయము, ఏలూరు నందు అందజేయవలెను. సా.3.00గం.ల తరువాత టెండర్లు అనుమతించబడవు. సదరు టెండర్లు ది.17.09.2025 తేది సాయంత్రం 5.30లకు జాయింట్ కలెక్టరు వారి ఛాంబర్ నందు టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్‌ను రద్దు చేయుటకుగాని, టెండర్ లో మార్పులు చేయుటకు గానీ ఈ దిగువ సంతకముదారునకు పూర్తి అధికారము కలదు.

**ముఖ్య కార్యనిర్వహణాధికారి**
జిల్లా ప్రజా పరిషత్తు,ఉ.ప.గో.జిల్లా,ఏలూరు



# పత్తి సాగు ఆశాజనకం

### ఆరంభంలో వర్షాభావం.. ప్రస్తుతం కాయ దశ

కుక్కునూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పత్తి సాగు ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది సీజన్ ఆరంభంలో వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. మేలో వర్షాలు కురవగా రైతులు సీజన్ ఆరంభించే సమయంలో జూన్, జూలైలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. రైతులు భూమిలో పత్తి విత్తనాలు వేయడానికి జాప్యం జరిగింది. ఆగస్టు రెండో వారం నుంచి విస్తారంగా వర్షాలు ఆరంభమయ్యాయి. దీంతో రైతులు పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టారు. దుక్కులు దున్నడం, ఎరువులు వేయడంతో పత్తి మొక్కలు ఏపుగా పెరిగాయి. వర్షాలు కురవడంతో ప్రస్తుతం పూత, పిందె, కాయదశలో ఉన్నాయి. దీంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మంచి దిగుబడి, ధరలు ఆశాజనకంగా ఉంటే రైతులు అప్పుల ఊబి నుంచి బయటపడతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన దిగుబడి రాలేదు. ఎకరానికి ఐదు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. క్వింటా పత్తి ధర కూడా రూ.7 వేలలోపు మాత్రమే ఉండటంతో రైతులు అన్ని విధాలా నష్టపోయారు. ఎక్కువ శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఈ ఏడాది ఎన్నో ఆశలతో పత్తి సాగు ప్రారంభం కాగా ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పత్తి పంట ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో దాదాపు ఎనిమిది వేల ఎకరాల్లో పత్తి సాగవుతోంది. గోదావరి తీర ప్రాంతంలో పత్తి సాగు తగ్గగా మెట్ట ప్రాంతంలో పత్తిసాగు విస్తీర్ణం పెరిగింది.

## సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కొయ్యలగూడెం విద్యార్థిని


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దుర్గా మధురశ్రీ

కొయ్యలగూడెం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కొయ్యలగూడెం జూనియర్ కాలేజీలో ఎంపీసీ విద్యార్థిని పాకా దుర్గా మధురశ్రీ సెపక్‌తక్రా గేమ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయి పోటీల్లో ఆమె ప్రతిభ కనబరచడంతో మధురశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వీఎస్ఎన్ కాలేజీ కరస్పాండెంట్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.


కళా ఉత్సవ్‌లో ప్రథమ బహుమతి అందుకొంటున్న పెదనింద్రకొలను విద్యార్థులు

## కళా ఉత్సవ్‌లో పెదనింద్రకొలను విద్యార్థులకు మ్యూజిక్ గ్రూప్‌లో ప్రథమం

నిడమర్రు సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): దూబచర్ల డైట్ కళాశాలలో జరిగిన కళా ఉత్సవ్ 2025లో పెదనింద్రకొలను విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ గ్రూప్‌లో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.డేవిడ్ లివింగ్‌స్టన్, జి.అముసుమంతుడు ప్రథమ స్థానం సాధించారు. అక్టోబరు 23, 24 తేదీలలో రాష్ట్రస్థాయి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించనున్నారు. గురువారం దూబచర్ల డైట్ కళాశాలలో జరిగిన ప్రదానోత్సవంలో ప్రిన్స్‌పాల్ కమలాకుమారి నుంచి బహుమతి అందుకున్నారు. జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలలో పి.ఆనందిత ద్వితీయ బహుమతి గెలుపొందారని పాఠశాల హెచ్‌ఎం డి.సత్యేంద్రకుమార్ తెలిపారు. వీరికి గైడ్ టీచర్లుగా షేక్ మౌలాలి, ఎం.వెంకటలక్ష్మి వ్యవహరించారు. మండల విద్యాశాఖాధికారి పి.అనూరాధ, యర్రంశెట్టి శేషగిరిరావు లు ప్రత్యేకంగా అభినందించారు.

### జానపదంలో పంగిడిగూడెం విద్యార్థినుల ప్రతిభ


బహుమతులు అందుకున్న విద్యార్థినులు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కళా ఉత్సవ్‌లో పంగిడిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి నుంచి పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జానపద గీతాలాపనలో ఎ శృతి, పి.లక్ష్మి, షేక్‌నస్రీన్, కె.అర్చనశ్రీ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. విజువల్ ఆర్ట్స్ 2డిలో ఎం.యశ్వంత్ తృతీయ బహుమతి సాధించాడు. ఉపాధ్యాయులు జి.నీలిమ, టి.సుబ్బారావు శిక్షణ ఇచ్చారు. హెచ్‌ఎం ఎం కౌశల్య, ఎస్‌ఎంసి చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## 16న విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు

### మండల స్థాయి విజేతలకు అవకాశం

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అనుబంధ విభాగం ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో వారధి ఫౌండేషన్ సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు ఈ నెల 16న జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వం (డిబేట్) పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా సైన్స్ ఆఫీసర్ సోమయాజులు శుక్రవారం తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో అన్ని మండలాల్లో నిర్వహించిన మండలస్థాయి విజేతల బృందాలు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటాయని వివరించారు. మానసిక ఆరోగ్యానికి పాఠశాలల పాత్ర, సుస్థిరాభివృద్ధికి ఐక్యరాజ్య సమితి సూచించిన మూడు లక్ష్యాలు చేరుకోవడానికి భారతదేశం ముందున్న సవాళ్లు అనే అంశాలపై వ్యాసరచన పోటీ, విద్యార్థి అభ్యసనలో సామాజిక మాధ్యమాలు, భారతదేశ సుస్థిరాభివృద్ధికి ఐక్యరాజ్యసమితి సూచించిన లక్ష్యాలు అనే అంశాలపై డిబేట్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలు పూర్తిగా ఆంగ్లంలోమాత్రమే ఉంటాయన్నారు. ఏలూరు ఈదర సుబ్బమ్మదేవి మునిసిపల్ హైస్కూలులో జరిగే పోటీలకు విద్యార్థులను తీసుకురావడంలో గైడ్ టీచర్లదే బాధ్యత అని సోమయాజులు వివరించారు.

## జేఎన్వీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పెదవేగి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయం (జేఎన్వీ)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పెదవేగి జేఎన్వీ ప్రిన్సిపాల్ డి.పరశురామయ్య తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జేఎన్వీలో 11వ తరగతిలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆయన చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 23వ తేదీలోపు పెదవేగి జేఎన్వీలో నేరుగా దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. www.navodaya.gov.in లేదా htpps//cbseitms.rcil.gov.in/nvs వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్లోడ్ చేసుకుని పెదవేగిలోని జేఎన్వీలో దరఖాస్తు చేయాలని ప్రిన్సిపాల్ పరశురామయ్య సూచించారు.

# బియ్యం ధర భారం



- మిల్లర్ల దగ్గర పేరుకుపోయిన నిల్వలు
- డిమాండ్ లేకున్నా ధర పెంపు
- క్వింటాకు రూ.500 పెరిగింది
- రిటైల్ మార్కెట్‌లో తగ్గిన అమ్మకాలు
- వ్యాపారులు, వినియోగదారుల గగ్గోలు

పాలకొల్లు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మిల్లర్లు బియ్యం ధరలను మరోసారి పెంచేశారు. రిటైల్ మార్కెట్‌లో డిమాండ్ లేనప్పటికీ మిల్లర్లు బియ్యం ధరలు పెంచడంపై చిల్లర వర్తకులతో పాటు వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవానికి సన్న బియ్యం పండించే కర్నూలు, నెల్లూరు, బాపట్ల, ఇంకా పలుప్రాంతాల్లో ఈ ఏడాది దిగుబడి పెరిగింది. దీంతో సన్నబియ్యం ధరలు దిగివచ్చాయి. మొన్నటి వరకూ స్వర్ణ రకం బియ్యం ధర క్వింటాలుకు రూ.3800 ఉండగా ఇప్పుడు రూ.400 పెంచారు. సోనా బియ్యం రూ.4800 నుంచి 5300 వరకూ పెరిగింది. హెచ్‌ఎంటీ రకం బియ్యం క్వింటాలుకు రూ.5500 నుంచి రూ.6000 వరకూ చేరింది. పీఎల్ రకం క్వింటాలు రూ.4000 ఉండగా, ఇప్పుడు రూ.4500 చేరింది. జిల్లాలో బియ్యం వినియోగం తగ్గినప్పటికీ, ధరలు పెరగడంపై టోకు వర్తకులు, చిల్లర వర్తకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### నిల్వలున్నా ధర పెంపుపై విస్మయం

వాస్తవానికి మిల్లర్ల వద్ద 5, 6 నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ ధరలు పెంచడంపై టోకు వర్తకులతోపాటు రిటైల్ వర్తకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రిటైల్ దుకాణాల్లో టన్నులకొద్దీ బియ్యం ఉంచినప్పటికీ అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో మిల్లర్లు బియ్యం ధరలు పెంచడం సమంజసం కాదని రిటైల్ వర్తకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు రైస్ మిల్లులకు కొత్త ధాన్యం రావడంతో మరపట్టడం ప్రారంభించారు. నిల్వఉన్న పాత బియ్యాన్ని ధర పెంచి అమ్ముతున్నారని వర్తకులు తెలిపారు.

### రేషన్ బియ్యానికి డిమాండ్

వినియోగదారులు రేషన్ బియ్యాన్ని అధికంగా వాడుతున్నారు. జగన్ పాలనలో కోటా బియ్యాన్ని అమ్ముకుని, రేషన్ లబ్ధిదారులు సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలపై ప్రభుత్వం నిఘా పెంచడంతో ఎగుమతులు తగ్గాయి. దీంతో కోటా బియ్యం అమ్ముకోలేక కొందరు, సన్న బియ్యం కొనుగోలు చేయలేక మరికొందరు వాటినే వినియోగిస్తున్నారు.

### తగ్గిన బియ్యం వినియోగం..

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో బియ్యం వినియోగం గణనీయంగా తగ్గింది. 30శాతం పైబడిన కుటుంబాలలో సాయంత్రం అల్పాహారం వైపు మొగ్గు చూపడంతో బియ్యం కొనుగోళ్లు తగ్గాయి. ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలున్న కుటుంబాల్లో నెలకు సుమారు 10 కిలోల బియ్యం వాడుతున్నట్లు అంచనా. దీంతో రిటైల్ మార్కెట్‌లో బియ్యం అమ్మకాలు పడిపోయాయి. అయినప్పటికీ మిల్లర్లు నష్టాల పేరుతో బియ్యం హోల్‌సేల్ ధరలు పెంచడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చౌక డిపోల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. చౌకదుకాణాల్లో శుద్ధిచేసిన ఫోర్టిఫైడ్ బియ్యం ఇస్తున్నప్పటికీ సన్న బియ్యానికి అలవాటుపడిన వినియోగదారులు కోటా బియ్యాన్ని అమ్మి, సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని రొయ్యలు, చేపల చెరువులకు, పశువులకు దాణాగా వేస్తున్నారు. పశువులకు పెట్టే తవుడు ధర కిలో రూ.28 ఉండగా, రేషన్ బియ్యం కిలో రూ.18 ధరకు లభిస్తున్నాయి. చౌకగా రావడంతో మర పట్టించి లేదా ఉడికించి పశువులకు, రొయ్యలకు, చేపలకు దాణాగా వినియోగిస్తున్నారు. మొత్తంగా జిల్లాలో గత ఆరునెలల వ్యవధిలో బియ్యం అమ్మకాలు నాలుగింట ఒకవంతు తగ్గాయని రిటైల్ వర్తకులు చెబుతున్నారు. తాజాగా ధర పెరగడంతో అమ్మకాలు మరింత క్షీణించాయి.

# ఒత్తిడి.. పనిభారం!

## గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల గగ్గోలు


ఇరుకు గదిలో ఆకివీడు వార్డు సచివాలయం

**గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగులు ఒత్తిడి, పనిభారంతో సతమతం అవుతున్నారు. పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడం, పలు శాఖల అజమాయిషీ, సర్వేలతో సిబ్బంది సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కార్యాలయాల్లో అరకొర సమస్యలు వేధిస్తున్నాయి. కుటుంబంతో గడిపే అవకాశం ఉండడం లేదని, అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

- నిరంతర సర్వేలతో సతమతం
- వివిధ శాఖల అజమాయిషీ
- ఖాళీ పోస్టులు భర్తీ కావడం లేదు
- ఉద్యోగం ఒకచోట.. విధులు మరోచోట

ఆకివీడు, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు సచివాలయల్లో పని ఒత్తిడితో సతమతం అవుతున్నారు. కార్యాలయాల్లో విధుల నిర్వహణకు అనుకూల పరిస్థితులు లేక ఇబ్బందులు పడుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని 535 సచివాలయాల్లో 6,420 మంది ఉద్యోగులు ఉండాలి. కాని 4,153 మంది ఉద్యోగులు ఉన్నారు. పరిపాలన లోటుపాట్లుతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే వివిధ శాఖల అజమాయిషి, సమన్వయలోపంతో ఒత్తిడికి గురవుతున్నారు. తరచు పలు సర్వేలతో ఇబ్బందులు తలెత్తడమే కాకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఒక సర్వే పూర్తి కాకుండానే మరో సర్వే పేరుతో కుటుంబ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. కొంత మంది అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు. పలు సచివాలయాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ కావడంలేదు. బదిలీల పేరుతో ఒకచోట ఉద్యోగం చేయడం, మరోచోట జీతం పొందుతున్నారు.

### సమస్యల చిట్టా..

- దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి.
- జీవో 5 సవరించాలి.
- ప్రమోషన్స్ లేకుండా బదిలీలు చేయడంలో అన్యాయాలు చోటు చేసుకుంటున్నాయి.
- పిల్లలను పాఠశాలల్లో చేర్పిన తరువాత సొంత మండలాల్లో ఉద్యోగాలు చేయకూడదనడంతో ఇబ్బందులు.

ఆకివీడు పట్టణంలోని ఐదు సచివాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బంది లోకపోవడంతో ఇక్కడ ఉద్యోగం చేయడానికి హడలిపోతున్నారు. ఇటీవల బదీలు జరిగినా ఆ స్థానాల్లో ఎవరూ ముందుకు రాకపో వడంతో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రజానీకానికి సేవలు అందడంలేదు. సర్వేల పేరుతో ఉన్న ఉద్యోగులు బయటకు వెళుతుండడంతో సమాధానం చెప్పే నాథుడు లేడు. శిథిలావస్థకు చేరిన భవనంలో 5వ సచివాలయం నడుపుతున్నారు. భయాందోళనతో ఉద్యోగులు నాలుగో సచివాలయంలో కూర్చుంటున్నారు. అరకొర అద్దె చెల్లించడంతో ఇరుకు భవనాల్లో సచివాలయాలు నిర్వహిస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.

### సేవలు అందడంలేదు



సచివాలయాలకు కావాల్సిన సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. సంక్షేమ పథకాలు అర్హులు లబ్ధి పొందలేకపోతున్నారు. ప్రభుత్వం అన్ని పథకాలను సచివాలయాలకు అనుసంధానం చేసింది. సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇక్కట్లు గురవుతున్నారు.

**- పిల్లా బాబులు, ఆకివీడు**

### ఇరుకు గదుల్లో సచివాలయాలు



ఇరుకు గదుల్లో సచివాలయాలు నిర్వహిస్తున్నారు. సిబ్బందికి కావాల్సిన పరికరాలు కూడా పట్టని గదుల్లో ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయాల్లో బదిలీల్లో ఒకరిద్దరు వచ్చిన వెల్ఫేర్ అసిస్టెంట్ లేకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదు.

**- మోపిదేవి శ్రీనివాసరావు, ఆకివీడు**

### వెల్ఫేర్ ఉద్యోగులు లేరు



సచివాలయాల్లో వెల్ఫేర్ ఉద్యోగులు లేరు. బదిలీల పక్రియలో భాగంగా ఆకివీడులో ఉద్యోగులను బదిలీ అయ్యారు. తిరిగి వారే డిప్యూటేషన్‌పై ఇక్కడ పని చేస్తున్నారు. సచివాలయాలకు పూర్తిస్థాయిలో ఉద్యోగులు రావాల్సి ఉంది. ఉన్న సిబ్బందితో ప్రజలకు కానికి సేవలందిస్తున్నాం.

**- జి.కృష్ణమోహన్, మునిసిపల్ కమిషనర్, ఆకివీడు**


సిబ్బందికి సూచనలిస్తున్న చైర్మన్ మురళీకృష్ణ

# డీసీఎంఎస్ ప్రక్షాళన

- అన్ని బ్రాంచ్‌లలో కంప్యూటరైజ్డ్ బిల్లింగ్
- నరసాపురంలో ఆక్వా మేత విక్రయం
- సమిశ్రగూడెంలో రైస్‌మిల్లు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

డీసీఎంఎస్ ప్రధాన కేంద్ర కార్యాలయం ప్రక్షాళనతో అభివృద్ధికి అడుగులు పడ్డాయి. సిబ్బంది, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. డీసీఎంఎస్ 21 ఎరువులు డిపోలు ఇటీవల కంప్యూటరీకరణ చేశారు. అన్ని బ్రాంచ్‌లలో రైతులకు కంప్యూటరైజ్డ్ బిల్లులు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఏలూరు సూపర్‌బజార్‌తో పాటు, డీసీఎంఎస్ ప్రాంగణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సూపర్‌బజార్, జనరిక్ మందుల దుకాణాల్లో నాణ్యమైన, సరసమైన ధరలకు అందించే ఏర్పాట్లు పూర్తి చేశారు.

### ఆక్వా మేత విక్రయం

ఉమ్మడి జిల్లాలో ఆక్వా రంగం విస్తరిస్తోంది. నరసాపురంలోని డీసీఎంఎస్ నూతన బ్రాంచ్ ఏర్పాటు చేసి ఆక్వా మేత విక్రయానికి చర్యలు తీసుకున్నారు. ఫాల్కనీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బస్తాకు రూ.50 నుంచి రూ.100 ధర తగ్గించి విక్రయాలు చేయాలని నిర్ణయించారు.

### నాబార్డు రుణంతో రైస్‌మిల్లు..

డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నాబార్డు రుణం రూ.9 కోట్లతో సమిశ్రగూడెంలో 4.5 ఎకరాల స్థలంలో రైస్‌మిల్లును నెలకొల్పనున్నారు. తాజాగా వరల్డ్ లార్జ్ స్కేల్ గోడౌన్ ప్రాజెక్టు ద్వారా దీన్ని చేపట్టనున్నారు. దీని ద్వారా కూడా ఆదాయం డీసీఎంఎస్‌కు రానుంది.

### సేవలు మరింత విస్తరిస్తాం



డీసీఎంఎస్ సేవలు మరింత విస్తరించడానికి, కొంత ఆదాయం రాబట్టడానికి చర్యలు చేపట్టాం. భీమవరంలో కొత్తగా డీఎస్ఎంఎస్ భవన నిర్మాణం ప్రారంభించాం. ఆక్వా మేత, ఎరువులు, పురుగు మందులు సిద్ధంగా ఉంచుతాం. బయట మార్కెట్ల కంటే నాణ్యమైన బియ్యం ప్రజలకు తక్కువ ధరకే అందించేందుకు కృషి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో నాణ్యమైన వరి విత్తనాలు అందించడానికి కూడా ప్రయతం చేస్తున్నాం.

**- చాగంటి మురళీకృష్ణ, చైర్మన్, డీసీఎంఎస్**

# ఖరీఫ్‌లో ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం

- 5 జిల్లాల్లో 19.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అత్యధికంగా సేకరణ
- సరిపడా గోనె సంచులు ఏర్పాటు
- రవాణా ఇబ్బందులు లేకుండా చర్యలు
- అధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష

కాకినాడ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణపై ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు సివిల్ సప్లయిస్, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, రైతులు, పీఏసీఎస్ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ ఎలా సమర్థంగా చేయాలో మంత్రి వివరిం చారు. కాకినాడ, డాక్టరు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ధాన్యం సేకరణ లక్ష్యం నిర్దేశించారు. మొత్తం ఐదు జిల్లాల్లో 19.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు. దీనిలో అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్దేశించారు.

తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో 4 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సేకరిస్తారు. కోనసీమ జిల్లాలో 3.50 లక్షల మెట్రిక్ టన్నులు, కాకినాడ జిల్లాలో 3 లక్షల టన్నులుగా నిర్ణయించారు. ఐదు జిల్లాల్లో 1234 రైతు సేవా కేంద్రాల ద్వారా 691 రైస్ మిల్లులను అనుసంధానం చేసి సేకరణ ప్రక్రియ చేయాలని నిర్ణయించారు. ఏలూరు జిల్లాలో 70 శాతం ఈ-క్రాప్ పూర్తిచేశామని ఏలూరు వ్యవసాయ అధికారులు వెల్లడించారు.

జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో బీపీటీ 5204 వరి రకం ఎక్కువగా సాగు చేశామన్నారు. మెట్ట ప్రాంతంలో ఎంటీయూ 1262, 1224 రకాలను సాగు చేశామన్నారు. సన్నబియ్యం రకాల్లో యాభై శాతం వరకు మార్కెట్లోకి అమ్మకాలకు వెళతుందన్నారు. పంటలకు సస్యరక్షణ చర్యలు పాటిస్తున్నందున మంచి దిగుబడులు వస్తాయని ఆశిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రాజానగరం, రాజమండ్రి రూరల్‌లో సన్నబియ్యం రకాన్ని ఎక్కువగా సాగు చేస్తున్నారని తూర్పుగోదావరి డీఏం గణేశ్ కుమార్ వెల్లడించారు. ఈ జిల్లాలో ధాన్యం సేకరణకు కోటి 17 లక్షల గోనె సంచుల వరకు అవసరం ఉందన్నారు. రైస్‌మిల్లర్ల వద్ద 81 లక్షల గోనె సంచుల వరకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తుపాన్లు వస్తే పంటలను రక్షించుకోవడానికి రైతులకు టార్పాలిన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచామన్నారు. కాకినాడ జిల్లాలో 6.25 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేస్తున్నట్టు వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్ వెల్లడించారు. దీనిలో 5.01 శాతం ఉత్పత్తి బహిరంగ మార్కెట్‌కు వెళ్లే అవకాశం ఉందన్నారు. డెల్టా పరిధిలో స్వర్ణ 1318, మెట్ట ప్రాంతంలో సాధన, సంపద స్వర్ణ వంటి వరి విత్తనాలు నాటారన్నారు. గత ఏడాది ఖరీఫ్‌కంటే అధిక ఉత్పత్తులు వస్తాయని అంచనా వేస్తున్నామన్నారు.

అనంతరం పౌరసరఫరాల సంస్థ ఎండీ మంజీర్ జిలాని సామూన్ ధాన్యం సేకరణ ప్రక్రియ సమర్థంగా నిర్వహించేందుకు ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆన్‌లైన్ పోర్టల్ పని విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు రాహుల్ మీనా, నిశాంతి, రాహుల్‌కుమార్‌రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం దేవులనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న 25 మందికి సర్టిఫికెట్ల అందజేత

ఏలూరుకార్పొరేషన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఏవీఆర్ విజ్ఞాన కేంద్రంలో 35వ బ్యాచ్‌గా 25 మంది కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు శుక్రవారం సెట్‌వెల్ సీఈవో కేఎస్.ప్రభాకర రావు సర్టిఫికెట్‌లు అందజేశారు. కంప్యూటర్ విద్య నేర్చుకోవడం ఎంతైనా అవసరమని, ఉపాధికి దోహదపడు తుందని చెప్పారు. ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం వారు 35 బ్యాచ్‌లుగా 1180 మందికి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఎం.ఎస్.ఎన్.లక్ష్మి, ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు కస్తూరి రావు, పి.ఆంజనేయులు, మేతర అజయ్‌బాబు, కె.శ్రీనివాసరావు, వై.నిర్మల పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెం కేంద్రం 32లో వేలం

# పొగాకు అధరహో

## • వర్జీనియా కిలో రూ.418 • ఆల్‌టైమ్ రికార్డు ధర

- రైతుల మోములో సంతోషం
- మరో 45 రోజులు కొనసాగనున్న వేలం
- ఇదే ధర కొనసాగాలని ఆశ
- తక్కువ ధరకు అమ్మిన రైతుల్లో నిరాశ

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వర్జీనియా పొగాకు ధరలు శుక్రవారం భారీగా పెరిగాయి. గత ఏడాది కిలో క్వాలిటీ పొగాకు ధర రూ.411 ఆల్‌టైమ్ రికార్డు కాగా ప్రస్తుతం రూ.418 పలికింది. జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం-32లో కిలో పొగాకు ధర రూ.418, వేలం కేంద్రం-18లో రూ.417, కొయ్యలగూడెంలో రూ.418, గోపాలపురంలో రూ.416, దేవరపల్లిలో రూ.416 ధరలు పలికాయి. గత ఏడాది సంవత్సరం వారం రోజుల్లో వేలం ముగుస్తుందనగా రూ.411 ధర రాగా ఈ సంవత్సరం మరో 45 రోజులు వేలం సమయం ఉండగా ధర రూ.418 చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా వరకు క్వాలిటీ పొగాకును ఇప్పటికే రైతులు తక్కువ ధరకే అమ్ముకున్నారు. మిగిలిన క్వాలిటీ పొగాకు మాత్రమే అధిక ధరలకు అమ్ముకునే పరిస్థితులున్నాయి. రైతులు అదనంగా పండించిన పొగాకును ప్రస్తుతం ఎస్ఎల్ఎస్ పరిధిలో ఉన్న ఐదు వేలం కేంద్రాల్లో అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అదనంగా పండించిన పొగాకును నామమాత్రపు పెనాల్టీతో అమ్ముకునే వెసులుబాటు కల్పించడం, ఇప్పుడు ధర పెరగడంతో రైతులు ముఖాల్లో సంతోషం కనబడుతుంది. ప్రస్తుతం ఉన్న రూ.418 ధర వేలం ముగిసే వరకు ఉంటుందా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే ధరలు నిలకడగా ఉంటే చాలా వరకు రైతులు తమ కష్టాల నుంచి బయట పడే అవకాశాలున్నాయి. అయితే లో గ్రేడు పొగాకు ధరలు రూ.200 మించి పెరగడం లేదు.

### రైతులకు సంతోషం



పొగాకు వేలంలో శుక్రవారం రూ.418 ధర రైతులకు సంతోషం కలిగించింది. ఈ ధర నిలకడగా ఉంటే రైతులకు లాభం చేకూరుతుంది. గత ఏడాది వేలం ముగిసే చివరి సమయంలో ధర రూ.411 పెంచారు. దాని వల్ల రైతులకు పెద్దగా ప్రయోజనం లేదు. 45 రోజులు వేలం గడువు ఉండగా రూ.418 ధర పలకడం రైతులకు చాలా వరకు మేలు జరుగుతుంది. కూలీలకు కూడా కూలీ రేట్లు పెరుగుతాయి. రైతులు అధికంగా పండించిన పొగాకును కూడా అతి తక్కువ పెనాల్టీతో అమ్ముకునే అవకాశం కల్పించడం శుభపరిణామం.

**- కాకర్ల వివేకానంద, రైతు సంఘం అధ్యక్షుడు, కొయ్యలగూడెం**



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

## చెన్నై-నరసాపురం వందే భారత్‌కు ఆమోదం

### కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): చెన్నై నుంచి నరసాపురం వరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు రైల్వే శాఖ శుక్రవారం ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. త్వరలోనే గెజిట్ విడుదల చేసి రైలు ప్రారంభ తేదీ దక్షిణ మధ్య రైల్వే ప్రకటిస్తుందన్నారు. భీమవరంలో బీజేపీ సారథ్యం సభ సమయంలో కేంద్ర రైల్వే మంత్రి కార్యాలయం నుంచి శ్రీనివాస వర్మకు ఫోన్ ద్వారా సమాచారం అందింది. సభలో ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ శ్రీనివాస వర్మ కృషిని అభినందించారు. నరసాపురానికి తొలి వందే భారత్‌ను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.



సీహెచ్ పోతేపల్లి సమావేశంలో మాట్లాడుతున్న విశాఖ ఎంపీ భరత్

## శ్రీసత్యసాయి సేవలు మరింత విస్తరించాలి

### విశాఖపట్నం ఎంపీ భరత్

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి సేవాసంస్థల ద్వారా మహలక్ష్మి ట్రస్ట్, దీనబంధు ఫౌండేషన్ అందిస్తున్న సేవలను జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని విశాఖపట్నం ఎంపి, గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్ ఎం.శ్రీభరత్ కోరారు. సీహెచ్ పోతేపల్లిలో శుక్రవారం జరిగిన శ్రీసత్యసాయి మహలక్ష్మి ట్రస్ట్, దీనబంధు ఫౌండేషన్ వార్షికోత్సవం శుక్రవారం కానుమిల్లి శశిశేఖర్ అధ్యక్షతన జరిగింది. పేదలకు విద్య, వైద్యం, వేద పాఠశాల, అనాథాశ్రమం, ఐదు గ్రామాల్లోని వృద్ధులకు భోజనాలు అందించడం గొప్పవిషయమని కొనియాడారు. సంస్థల కోఆర్డినేటర్ చెలికాని సోంబాబును అభినందించారు. ఏటా లక్షా90వేల మందికి ఉచితంగా మొబైల్ వ్యాన్‌ల ద్వారా భోజనాలు పంపించడం సాధారణ విషయం కాదని, జిల్లా అంతటా విస్తరించాలన్నారు. ఇక్కడ చదివే పిల్లలు మంచి ర్యాంకులు సాధిస్తే తమ యూనివర్సిటీలో ఉచిత సీట్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. పేదరికం లేని కుటుంబం కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, టీడీపీ సీనియర్ నేత మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, తూంపాటి పద్మవరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



జడ్జి చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతున్నా జిల్లా జడ్జి శ్రీదేవి

## ఉమ్మడి జిల్లాలో నేడు జాతీయ లోక్‌అదాలత్

ఏలూరు క్రైం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అదాలత్ జరగనుందని, ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శ్రీదేవి ఆదేశించారు. జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్‌లో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని న్యాయమూర్తి శ్రీదేవి నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరానికి సంబంధించి 3వ జాతీయ లోక్ అదాలత్‌ను ఈనెల 13న నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 34 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేశామని, కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో 4,802 పెండింగ్ కేసులను రాజీయోగ్యమైనవిగా గుర్తించామన్నారు. 2225 ప్రిలిటిగేషన్ కేసులను గుర్తించడం జరిగిందన్నారు. గత జాతీయ లోక్ అదాలత్‌లో 6325 పెండింగ్ కేసులను, 141 ప్రి లిటిగేషన్ కేసులను రాజీ చేశామన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మరిన్ని కేసులు పరిష్కారానికి కృషి చేసుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం మాట్లాడుతూ కేసులు పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేస్తున్నారని, కేసులు పరిష్కారానికి న్యాయవాదులు తోడ్పాటు ఉంటుందన్నారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ వినియోగించుకుని కేసులు నుంచి విముక్తి కాగలరని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్న ప్రసాద్ మాట్లాడుతూ కక్షిదారులు సౌకర్యార్థం అన్ని కోర్టుల పరిధిలో తగినన్ని బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రత్యక్షంగా హాజరు కాలేని కక్షిదారులు ఆన్‌లైన్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునన్నారు.

## ప్రింటింగ్ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

పాలకొల్లు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రింటింగ్ రంగం లక్షలాది మందికి జీవనోపాధి కలిగిస్తోందని, పరిశ్రమగా గుర్తించాలని రాష్ట్ర ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.బసవయ్య ప్రభుత్వాన్ని కోరారు. సేవా రంగంలో చేర్చడం వల్ల కార్మికులు పలు ప్రయోజనాలను కోల్పోతున్నార్నారు. పాలకొల్లులో శుక్రవారం జరిగిన ప్రింటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బసవయ్య మాట్లాడారు. ప్రింటింగ్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా చిన్న చిన్న ప్రింటింగ్ ప్రెస్‌లు పెను సవాలును ఎద్కొంటున్నాయన్నారు. ఏజిల్లాకు చెందిన ప్రింటింగ్ పనులను ఆయా జిల్లాల్లోని ప్రెస్‌లకే అప్పగించడానికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రింటింగ్ రంగంలో ఆధారపడి జీవిస్తున్న వారికి విద్యుత్ చార్జీలలో రాయితీ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్స్ ప్రోగ్రాం నేషనల్ కన్సల్టెంట్ ఈదుపుగంటి ఫణి పూర్ణ చంద్రరావు, స్థానిక అసోసియేషన్ నాయకులు ముత్యాల రామారావు, కె.సూర్యనారాయణ, కెఎన్‌శ్రీనివాస్, ఆర్ విజయకుమార్, తోట శ్రీనివాసరావు, అత్తిలి నరసింహం, ఇంటి శివరామ గోపాల్, ఇనుకొండ కాశీ, పలు జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.


ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి
DAILY CLASSIFIEDS
క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

**ఫ్లాట్స్ అమ్మకానికి కలవు**

★ ఆకివీడు, గుమ్ములూరు రోడ్‌లో 2BHK-2, 3BHK-1, 1BHK-1 ఫ్లాట్స్ అన్ని రకాల సౌకర్యములతో అమ్మకానికి కలవు. ఆసక్తికలవారు వెంటనే సంప్రదించండి. సెల్: 9347930406 / 8142326604 AJH-003456

**PLOT FOR SALE**

» విజయవాడ న్యూ లాంచింగ్ ఓపెన్ ఫ్లాట్స్ & విల్లాస్ గన్నవరం to పురుషోత్తపట్నం 100ft. రోడ్ ఫేసింగ్ రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA RERA 50% బ్యాంక్ లోన్. గ 21,500/- Hyma Prasad ✆ 99596 45468

AJB-255

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి


# వాడీ వేడిగా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు



జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో స్టాండింగ్ కమిటీ సమావేశం (ఇన్‌సెట్) మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

- ప్రోటోకాల్ ఉల్లంఘన, అధికారుల గైర్హాజరుపై ధ్వజం
- సమస్యలపై గళమెత్తిన జడ్పీటీసీలు
- అధికారుల పనితీరు మారలేదన్న జడ్పీ చైర్‌పర్సన్

**మండలాల్లో గాని, జిల్లా స్థాయిలో గాని ఏ కార్యక్రమానికి ప్రొటోకాల్ పాటించటం లేదు. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో జడ్పీ చైర్‌పర్సన్‌కు తగు ప్రాధాన్యం లేదు. ఈ రకంగా ప్రొటోకాల్ పాటించకపోతే ఎలా అంటూ జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో పాటు జిల్లాలోని జడ్పీటీసీలు అధికారుల తీరుపై ధ్వజమెత్తారు.**

ఏలూరు సిటీ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జడ్పీ నిధులతో చేపట్టే పంచాయతీరాజ్ అభివృద్ధి పనులు ఏ విధంగా జరుగుతున్నాయో జడ్పీటీసీ సభ్యులకు తెలియటం లేదు. పింఛన్లు, స్మార్ట్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలకు కూడా జడ్పీ చైర్‌పర్సన్‌కు సమాచారం అందటం లేదు. ఈ విధంగా అధికారులు ప్రొటోకాల్ పాటించకపోతే ఎలా అంటూ శుక్రవారం ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పీ చైర్‌పర్సన్ చాంబర్‌లో జరిగిన జడ్పీ స్థాయీ సంఘ సమావేశాల్లో జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతోపాటు జడ్పీటీసీలు ప్రొటోకాల్ వివాదాన్ని లేవనెత్తారు. ఈ స్థాయీ సంఘ సమావేశాలకు జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహించారు. అలాగే స్థాయీ సంఘ సమావేశాలకు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు గైర్హాజరైతే తాము సమస్యలను ఎవరకు తెలియజేయాలి, అసలు ఏ రకంగా సమస్యలు పరిష్కారం అవుతాయి అంటూ జడ్పీటీసీ సభ్యులు ధ్వజమెత్తారు. ముందస్తు అనుమతులు తీసుకోకుండా సమావేశాలకు గైర్హాజరైన జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశించారు.

● గ్రామాల్లో ఎక్కడికి వెళ్ళినా రోడ్ల పైనే చెత్తాచెదారం కనిపిస్తోందని, చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారా లేదా అని జడ్పీ చైర్‌పర్సన్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. జిల్లా పంచాయతీ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనలకు వస్తే తాను కూడా వస్తానని ఆమె పేర్కొన్నారు.

**సమస్యలపై గళమెత్తారిలా..**

● మండలాల్లో రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ సర్‌చార్జి నిధులు ఇవ్వటంలేదని, దీనివల్ల ఆదాయాలు పడిపోతున్నాయని, జడ్పీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ జడ్పీకి రూ. 4.33 కోట్లకు గాను రూ. 1.20 కోట్లు వచ్చాయని ఉన్నతాధికారుల అనుమతులు రాగానే జమచేస్తామన్నారు.

● గ్రామాల్లో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని, అధికారుల పనితీరులో మార్పు లేదని జడ్పీ చైర్‌పర్సన్ విమర్శించారు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, వర్షాకాలంలో వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని పలువురు జడ్పీటీసీ సభ్యులు పేర్కొన్నారు. ప్రతి సచివాలయంలోను పనిచేసే వారి కన్నా పనిచేయని వారు ఎక్కువగా కనిపిస్తున్నారని ఆరోపించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలన్నారు.

పంచాయతీరాజ్ అభివృద్ధి పనులు, డీఆర్‌డీఏ, పౌర సరఫరాలు, జిల్లా పంచాయతీ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, విద్యుత్, డ్వామా, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, మైనింగ్, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి అనేక ప్రాధాన్యత కలిగిన శాఖలలో పలు అంశాలపై జడ్పీటీసీ సభ్యులు చర్చించారు. జడ్పీచైర్‌పర్సన్ ఛాంబర్‌లో 1, 7, 2, 4 స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించగా, సీఈఓ ఛాంబర్‌లో డిప్యూటీ సీఈఓ ఆధ్వర్యంలో 3, 5, 6 స్థాయీ సంఘ సమావేశాలను జరిగాయి. జడ్పీ సీఈఓ ఎం. శ్రీహరి, డిప్యూటీ సీఈఓ కె. భీమేశ్వర్, ఏలూరు, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాధవ్

## ఆక్వా రైతుల సమస్యలకు చెక్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- ఉత్సాహంగా శోభాయాత్ర

భీమవరం టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆక్వా రైతుల సమస్యలను ప్రధానికి వివరించానని, టారిఫ్ సమస్యలు ఆరు నెలల్లో పరిష్కారమవుతాయని, కొత్తగా 20 దేశాల్లో మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భీమవరం డీఎన్‌ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీ పాకా సత్యనారాయణతో కలసి మాధవ్ పాల్గొని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. గాంధేయ సోషలిజమే బీజేపీ విధానమని ఆయన చెప్పారు. వైద్య కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పని చేయడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని, అలాగే కొత్త విద్యా విధానం ద్వారా విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులను ఎంచుకోవచ్చన్నారు. డీఎన్‌ఆర్ అసోసియేషన్ సెక్రటరీ గాదిరాజు బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే సారథ్యం యాత్ర భీమవరంలో ఉత్సాహంగా సాగింది. మంత్రి వర్మ ఈ శోభాయాత్రను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ప్రకాశం చౌక్ సెంటర్‌లో పార్టీ స్థూపాన్ని మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం ఎడ్ల బండిపై మాధవ్, మంత్రి వర్మ శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్రలో ఎంపీ పాకా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి బోగిరెడ్డి ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు నార్ని తాతాజీ, శ్రీమతి ముళ్ళపూడి రేణుక, కోడూరు లక్ష్మీనారాయణ, పేరిచర్ల సుభాష్ రాజు, అల్లూరి దుర్గరాజు, కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

**భీమవరానికి దేశ, విదేశాల్లో గుర్తింపు..**

భీమవరానికి దేశ విదేశాల్లో వ్యవసాయం, ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందిన ప్రాంతంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని మాధవ్ అన్నారు. భీమవరంలో శుక్రవారం నిర్వహించిన పశ్చిమగోదావరి జిల్లా బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కాకినాడ-నర్సాపురం రైల్వే లైన్ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఎన్‌హెచ్-165 ఎన్‌హెచ్-216 అనుసంధానం గోదావరి జిల్లాల అభివృద్ధిలో కీలకం కానుందన్నారు. ఎన్‌హెచ్-165 పూర్తి చేయడానికి మంత్రి వర్మ ప్రత్యేకంగా దృష్టి పెట్టి రూ. 3,200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తేవడం కోసం రూ. 11,400 కోట్లు నిధులు కేంద్రం మంజూరు చేయడంలో మంత్రి వర్మ కృషి అభినందనీయమన్నారు. ఈ నెల 14న విశాఖలో తొలి విడత సారథ్యం యాత్ర ముగింపు సందర్భంగా జరిగే భారీ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు. కేంద్ర మంత్రి వర్మ మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తల హవా ప్రారంభమైందని అందుకు ఉదాహరణ మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడు కావడం, తనను కేంద్ర మంత్రిగా, సీనియర్ కార్యకర్త పాకా సత్యనారాయణ ఎంపీగా, ఎమ్మెల్సీగా సోము వీర్రాజు వంటి వారి ఎంపికేనన్నారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ దౌత్య నీతి ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు.

## రూ. 2 వేల కోట్లతో నౌకాదళ ఆయుధాగారం : ఎంపీ

ఏలూరు క్రైం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలవరం నియోజకవర్గంలో రూ.రెండు వేల కోట్లతో నౌకాదళ ఆయుధాగారం ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ చొరవతో శుక్రవారం నేవీ అధికారులతో ఏలూరులోని కలెక్టర్‌లో సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈ ప్రాజెక్టు కోసం జీలుగుమిల్లి ప్రాంతంలో స్థల పరిశీలన చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రాజెక్టు పురోగతిపై నౌకాదళ అధికారులను ప్రశ్నించారు. నేవీ అధికారులు మాట్లాడుతూ జీలుగుమిల్లి ప్రాంతంలో మూడు గ్రామాల పరిధిలో 116 ఎకరాలు గుర్తించామని, భూ సేకరణ పూర్తయితే పనులు మొదలు పెడతామని, పదేళ్లలో ఇది పూర్తవుతుందని తెలిపారు. సమావేశం అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడ్డ మారుమూల ప్రాంతాలు కూడా పట్టణాలతో సమంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు సహకారంతో పట్టుబట్టి పోలవరం ప్రాంతానికి ఈ నేవీ ఆర్మ్స్ డిపో ప్రాజెక్టును తీసుకొచ్చామన్నారు. కాకినాడ, విశాఖ తీర ప్రాంతం ఇక్కడికి దగ్గరగా ఉండడం వల్ల కేంద్రం తమ ప్రతిపాదనను ఆమోదించిందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రారంభంలో 500 నుంచి 1000 మందికి, భవిష్యత్తులో 2000 మందికి స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. స్థానిక యువతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున నైపుణ్య శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. దాదాపు రెండు వేల మంది నేవీ సిబ్బంది ఇక్కడ పనిచేస్తారని అధికారులు తమకు చెప్పారని, స్కూళ్ళు, కాలేజీలు, ఆసుపత్రులు, హోటళ్ల వంటివి రావడంతో భవిష్యత్తులో ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ మహేశ్‌కుమార్ యాదవ్

కేంద్రీయ విద్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తారని నేవీ అధికారులు చెప్పారన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యాటకం అభివృద్ధి అవుతుందన్నారు. నేవీ ప్రాజెక్టుకు భూమి కేటాయించే ప్రాంతంలో 400 నుంచి 500 నివాస గృహాలు ఉన్నాయని, వారికి వేరే చోట వసతి కల్పిస్తారనీ, ఆర్‌ఆర్ ప్యాకేజీ కింద రూ.470 కోట్లు కేటాయిస్తున్నారని వెల్లడించారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయేది డిపో మాత్రమే, తయారీ కర్మాగారం కాదని, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కోరారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ నిర్వాసితులకు పూర్తి న్యాయం చేశాకే పనులు ప్రారంభిస్తారని, త్వరలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అంగీకారం తీసుకుంటామన్నారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, నేవీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## క్రైమ్ సమాచారం

### లారీ ఢీకొని వీఆర్‌వో మృతి

గణపవరం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): గణపవరం మండలం ఎస్.కొందేపాడు గ్రామంలో వీఆర్వోగా పనిచేస్తున్న అడబాల రామకృష్ణప్రసాద్ (50)ను వ్యాన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్‌ఐ మణికుమార్ తెలిపిన వివరాలివి.. శుక్రవారం ఉదయం తన స్వగ్రామం గణపవరం మండలం వీరేశ్వరపురం నుంచి బైక్‌పై ఎస్.కొందేపాడు వెళ్తుండగా పిప్పర గ్రామంలో తాడేపల్లిగూడెం నుంచి పిప్పర వస్తున్న ఐసర్‌వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా బైక్‌ను ఢీకొట్టారు. బైక్ నడుపుతున్న వీఆర్వో అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

### గోదావరి కాల్వలో మృతదేహం లభ్యం

దెందులూరు,సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సత్యనారాయణపురం సమీపంలోని గోదావరి కాలువలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారంతో దెందులూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కాలువలోని మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి వయస్సు సుమారు 40 ఏళ్ల ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడి చేతిపై సత్య అని పచ్చబొట్టు ఉందని వివరాలు తెలిసిన వారు సంప్రదించాలని ఎస్‌ఐ శివాజీ తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఎమ్మెల్యే చింతమనేని నిర్దోషి

- 2011 నాటి కేసు కొట్టివేస్తూ ఏలూరు జిల్లా కోర్టు తీర్పు

ఏలూరు రూరల్, సెప్టెంబరు 12, (ఆంధ్రజ్యోతి):దెందులూరు 2011 నవంబరు నాటి జరిగిన రచ్చబండ ప్రభుత్వ కార్యక్రమంలో నమోదైన కేసులో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిర్దోషి అంటూ ఏలూరులోని ఒకటో అదనపు జిల్లా, సెషన్స్ న్యాయస్థానం తీర్పును శుక్రవారం వెల్లడించింది. ఆయనపై నమోదైన కేసులు అన్నీ తప్పుడు కేసులే అని మరోసారి రుజువైంది. ఈమేరకు టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి, స్వీట్లు తినిపించుకున్నారు.

**అసలు ఏమైందంటే..**

దెందులూరులో నవంబరు 2011లో జరిగిన రచ్చబండ ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక దెందులూరు ఎమ్మెల్యే అయిన చింతమనేని ప్రభాకర్‌ను స్టేజిపైకి ఆహ్వానించకుండా ఉద్దేశ్యపూర్వకంగా అవమానిస్తూ, ఎన్నికల్లో ఓడిపోయిన కొఠారు రామచంద్రరావును ప్రభుత్వ కార్యక్రమంలో స్టేజిపై కూర్చోబెట్టి ఆనాటి కాంగ్రెస్ నాయకులు వివాదానికి తెరలేపారు. దీనిని స్థానిక టీడీపీ నాయకులు అభ్యంతరం తెలిపారు. ఇరువర్గాల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. దీన్ని అదునుగా తీసుకున్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వట్టి వసంత్‌కుమార్‌పై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆయన అనుచరులు దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారంటూ అనేక రకాలుగా వారిపై తప్పుడు కేసు నమోదు చేసింది. ఈ కేసుపై గతంలో భీమడోలులోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో జరిగిన విచారణలో చింతమనేనిపై కోర్టు రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పుని ఇవ్వగా మిగతా వారిపై కేసును కొట్టివేసింది.

**ఏలూరు జిల్లా కోర్టుకు అప్పీల్..**

ఎమ్మెల్యే చింతమనేని తనకు విధించిన శిక్ష సహేతుకం కాదంటూ ఏలూరులోని జిల్లా కోర్టులో అప్పీల్‌కు వెళ్లారు. అప్పీల్‌ను స్వీకరించిన ఏలూరులోని జిల్లా ఒకటో అదనపు సెషన్స్ న్యాయస్థానం కేసు పూర్వాపరాలు విచారించి ఆరోపణలు వాస్తవం కాదని వారికి విధించిన శిక్ష సహేతుకం కాదని, అందుకే భీమడోలు కోర్టు విధించిన శిక్షణ రద్దు చేస్తున్నామని తెలుపుతూ శుక్రవారం న్యాయ స్థానం తీర్పును వెల్లడించింది. ఈ కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించి న్యాయాన్ని గెలిపించడంలో కృషి చేసిన సీనియర్ న్యాయవాది నెరసు మురళీగంగాధర్, న్యాయవాది వీరమాచినేని ప్రభాకర్‌ను ఎమ్మెల్యే చింతమనేని అభినందించారు.



చింతమనేనికి స్వీట్ తినిపిస్తున్న టీడీపీ నాయకులు

## పోలవరం కాలువలో దూకి యువకుడి ఆత్మహత్య

గన్నవరం,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య పుట్టింటికి వెళ్లిపోగా మనస్తాపం చెందిన ఆ యువకుడు పోలవరం కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్కూరు పోలీసుల వివరాల ప్రకారం.. నూజివీడు మండలం దిగవల్లికి చెందిన బత్తుల సత్య ప్రకాష్ (21) ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులో ఎన్నారై కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈదరకు చెందిన యువతి అదే కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతోంది. వీరిద్దరి మధ్య ప్రేమ మొదలైంది. గతేడాది డిసెంబర్‌లో విజయవాడ దుర్గమ్మ ఆలయంలో ప్రేమ వివాహం చేసుకుని ఆగిరిపల్లి పోలీసులను ఆశ్రయించారు. అప్పుడు ఆ యువతి తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పి ఇంటికి తీసుకువెళ్లారు. అప్పటి నుంచి సత్య ప్రకాష్ డిప్రెషన్‌లో ఉంటున్నాడు. శుక్రవారం విజయవాడ గుడికి వెళ్లి వస్తానని తండ్రి దగ్గర డబ్బులు తీసుకుని స్నేహితుడైన పృథ్వీతో కలసి బయలుదేరాడు. వాళ్లిద్దరు వీరవనేని గూడెం రాగా అక్కడ ఉన్న పోలవరం కాలువ వద్ద ఆపి కాలువలోకి సత్య ప్రకాష్ దూకేశాడు. నీటమునిగి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సత్య ప్రకాష్ (ఫైల్)

**దిగవల్లిలో విషాద ఛాయలు**

**నూజివీడు టౌన్:** పోలవరం కాలువలో యువకుడు దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో నూజివీడు మండలం దిగవల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గన్నవరం పోలీసులు సత్య మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించడంతో సత్య మృతదేహాన్ని దిగవల్లికి తీసుకువచ్చారు. గ్రామంలోని యువకులతో ఎప్పుడు చలాకీగా ఉండే సత్య గురువారం స్నేహితుడితో కలిసి వెళ్ళటం, వాహనంపై నుంచి నేరుగా కాలువలో దూకాడని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలు వెలికితీయాలంటూ గ్రామస్థులు, సత్య బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## 700 కేజీల పీడీఎస్ బియ్యం పట్టివేత

- ఇద్దరి అరెస్టు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఒక మారుతీ వ్యానులో అక్రమంగా పీడీఎస్ రైస్‌ను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఏలూరు త్రీటౌన్ పోలీసులు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఏలూరు జిల్లా త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ రాంబాబు వారి సిబ్బంది కలిసి ఏలూరు సత్రంపాడు జంక్షన్ వద్ద నిఘా పెట్టారు. మారుతీ వ్యానులో 700 కేజీల బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు తనిఖీలు చేశారు. ఆ వ్యానులో ఉన్న చీపురుగూడెంనకు చెందిన తాళ్ళూరి నాగరాజు, పొదిలపు రోహిత్‌లను అరెస్టు చేసి వ్యానును, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాళ్ళూరి నాగరాజుపై గతంలో మూడు కేసులు ఉన్నాయని తెలిపారు.



రేషన్ బియ్యం, అక్రమ రవాణాదారులతో పోలీసులు

## రైలు పట్టాల పక్కన గుర్తుతెలియని మృతదేహం

ఏలూరు క్రైం,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి):ఏలూరు-సత్రంపాడు సమీపంలోని రైలు పట్టాలు పక్కనే పొదల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కుళ్లిపోయి ఉన్నట్టు ఏలూరు రైల్వే పోలీసులకు శుక్రవారం ఉదయం సమాచారం అందింది. రైల్వే హెచ్‌సీ ఎంఎస్ఎన్ ప్రసాద్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు సుమారు 35 ఏళ్లలోపు వయస్సు ఉంటుందని, ఆరెంజ్ కలర్ కరస చేతుల చొక్కా, నలుపు రంగునిక్కరు ధరించి ఉన్నాడన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడా ? మరే ఇతర కారణాలతో మృతి చెందాడా ? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. గుర్తించడానికి వీలులేని పరిస్థితుల్లో ఉంది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 99891 09912 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఏలూరులో 'ఆపరేషన్ ట్రేస్'

- తల్లిదండ్రుల చెంతకు చేరిన మరో బాలుడు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా ఏలూరు శనివారపుపేట ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉన్న ఒక బాలుడి తల్లిదండ్రులను గుర్తించి ఆ బాలుడిని వారికి జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అప్పగించారు. ఏలూరు మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ, శక్తిటీమ్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారావు, వారి బృందం కలిసి ఏలూరు సమీపంలోని శనివారపుపేటలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహంలో అనాథలుగా ఉన్న తల్లిదండ్రుల ఆచూకీ తెలియని బాలలతో సమావేశమై వారితో మాట్లాడి వారిచ్చిన ఆధారాలతో వారి కుటుంబ సభ్యులను, వారి తల్లిదండ్రులను గుర్తించే చర్యలను చేపట్టారు. దీనిలో భాగంగా శనివారపుపేట బాలుర వసతి గృహంలో ఉన్న ఒక బాలుడు తన పేరు ఇబ్రహీం, తండ్రి పేరు అక్రమ్ అని హైదరాబాద్ బోరబండ రైల్వే స్టేషన్ వద్ద చాంద్‌బి మసీదు ఉందని చెప్పగా అక్కడకు వెళ్లి శక్తిటీమ్ బృందం విచారించారు. ఆ బాలుడు తల్లిదండ్రులను గుర్తించారు. వారిని వివరాలు అడగగా బాలుడు బిస్కెట్ కొనుక్కునేందుకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో 2023లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆ బాలుడి తల్లిదండ్రులను ఏలూరు తీసుకువచ్చి జిల్లా ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, సీఐ ఎం.సుబ్బారావు బాలుడిని శుక్రవారం అప్పగించారు.



బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఏఎస్పీ, శక్తి టీమ్ సభ్యులు

ఆంధ్రజ్యోతి
ఏలూరు
ఏలూరు, ఉంగుటూరు, దెందులూరు, చింతలపూడి, పోలవరం


## సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు : డాక్టర్ అబీదా

లింగపాలెం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని కె.గోకవరం పీహెచ్‌సీ వైద్యాధికారి అబీదా అన్నారు. శుక్రవారం కె.గోకవరంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశాలు ప్రతిరోజూ గ్రామాలలో పర్యటించి సర్వే నిర్వహించాలని జ్వరం, ఇతర వ్యాధులు ఉన్నవారిని గుర్తించి వైద్యసహాయమందిచేలా చూడాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## 'బాల్య వివాహ రహిత నగరంగా తీర్చిదిద్దాలి'

ఏలూరు రూరల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి):ఏలూరు నగరాన్ని బాల్య వివాహరహిత నగరంగా తీర్చిదిద్దాలని చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్ అన్నారు. స్థానిక రిజర్వ్ పోలీస్ లైన్ మస్జీద్‌లో గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం పట్ల ముస్లిం మత పెద్దలు అవగాహన కల్పించారు. ఎస్ ఎండీ రసూల్, ఎం.డి. అబ్దుల్ ఆలీ, సెక్రటరీ గౌస్, అహ్మద్‌రాజా, యూసఫ్, ఖాన్ పాల్గొన్నారు.

## కూటమి పాలనలో రోడ్లకు మహర్దశ : ఎమ్మెల్యే చంటి


రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరుటూటౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రహదారులకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 13, 6వ డివిజన్లలో నూతనంగా నిర్మిస్తున్న రహదారులను ఆయన తనిఖీ చేశారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై రాజీలేదన్నారు. ఈడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, చోడే వెంకటరత్నం, తాతారావు, పూజారి నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

### పంట కాలువకు గండి.. పూడ్చివేత

వర్షాల కారణంగా నీటి ఉధృతికి బగ్గయ్యపేట వద్ద పంట కాలువకు గండిపడి నివాసాల్లోకి నీరు చేరింది. ఈమేరకు బగ్గయ్యపేట, బాలాజీనగర్, సుంకర వారితోటలోని ఖాళీస్థలాల్లో నీరు చేరింది. వెంటనే ఎమ్మెల్యే చంటి, మునిసిపల్ అధికారులు పంటకాలువ వద్దకు వెళ్లి గండిని పూడ్చివేశారు. వరదనీటి వల్ల ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే మద్దిపాటి


ఎల్‌వోసీ అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు అందుతున్న సాయం వారికి ఓ వరమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మండలంలోని సీహెచ్ పోతేపల్లికి చెందిన నిట్టా సుబ్బారావుకు వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.4 లక్షలు ఎల్‌వోసిని ఆయన శుక్రవారం అందజేశారు. నేతలు లంకా సత్యనారాయణ, తిరుమలంపాలెం సొసైటీ ఛైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, పాల్గొన్నారు.


కార్యకర్త కుటుంబానికి బీమా పత్రం అందిస్తున్న జనసేన నాయకులు

## జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు

కొయ్యలగూడెం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పరింపూడి గ్రామానికి చెందిన క్రియాశీలక జనసేన కార్యకర్త పెదమళ్ల వీరవెంకట సత్యనారాయణ(పండు) ప్రమాదంలో మృతి చెందారు. ఆ కుటుంబానికి పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున రూ.5లక్షలు బీమా మంజూరైంది. పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సభ్యులు జనసేన మండల అధ్యక్షుడు తోట రవి ఆధ్వర్యంలో మంజూరు పత్రాలను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కు, ఎమ్మెల్యే బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీను, జోనల్ కమిటీ సభ్యుడు చోడిపిండి సుబ్రహ్మణ్యం, పార్టీ మండల కార్యదర్శి సతీశ్, జనసేన నాయకులు మేడిన కన్నయ్య, సంకు మధు, నక్కా బాబి, చవ్వా రాము, మందపాటి రామకృష్ణ, నాని, పాల్గొన్నారు.

## 15 నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

ఏలూరుటూటౌన్/టి.నరసాపురం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పశువులకు గాలి కుంటువ్యాధి సోకకుండా ఉచితంగా వ్యాధినిరోధక టీకాలు వేయనున్నట్లు పశుసంవర్థక శాఖ జేడీ డాక్టర్ బి.సుబ్రహ్మణ్యం తెలిపారు. గాలికుంటవ్యాధి నిరోధక టీకాలు ఈనెల 15 నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు వేస్తామన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టి.నరసాపురం పశువైద్య శాల వద్ద మండల పశువైద్యాధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 20మంది పశుసంవర్థక శాఖ సిబ్బంది వ్యాక్సినేటర్లు పని చేస్తారని తెలిపారు.

## ఆటో కార్మికుల నిరసన

ఏలూరుకార్పొరేషన్,సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఆటో, మోటారు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి కోరుతూ శుక్రవారం స్థానిక జూట్‌మిల్లు సెంటర్‌లో ఇఫ్టూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన తెలిపారు. ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గద్దా వెంకట్రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు వల్ల ఉపాధి కోల్పో తున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 18న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టినట్టు యూనియన్ నాయకులు పి.మహేష్, కె.శివ, వి.మురళి తదితరులు తెలిపారు.

## పుప్పాల మోహన్ ట్రస్టు సేవలు అభినందనీయం

భీమడోలు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కీర్తిశేషులు పుప్పాల మోహన్ సీతారామయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ అన్నారు. భీమడోలులో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీతో పాటు ఎమ్మెల్యే ధర్మరాజు పాల్గొన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు పుప్పాల శ్రీనివాసరావు, హరీష్, ఎంపీడీవో పద్మావతిదేవీ, యలమర్తి రవీంద్ర, ఎంఈవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు మంజూరు చేయాలి

కొయ్యలగూడెం, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి) : పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని ఏపీడీఎఫ్ నాయకులు రెడ్డి దొర కోరారు. ఈ మేరకు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. పెండింగులో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. 12వ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి ఐఆర్ ప్రకటించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.దొరబాబు, జిల్లా కార్యదర్శి కేఎస్.శాస్త్రి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలు.. రూ.355.24 కోట్లు !

(5వ పేజీ తరువాయి)

పాటు ఇతర శాఖల్లోను బకాయిలు ఉన్నాయి. ఇదిలా ఉండగా స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘ నిధులు జమవుతున్నా విద్యుత్ బకాయిలు పేరుకుపోవడం గమనార్హం. ఇటీవల స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు విడుదలయ్యాయి. ఆ నిధుల నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించా లని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కోరుతున్నారు. బకాయిలు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ జిల్లా ఉన్నతాధికారులు చెబుతున్నారు. ప్రతి నెలా వసూలు చేస్తూనే ఉన్నామని, అధికంగా బకా యిలు ఉన్న సంస్థలకు నోటీసులు జారీ చేస్తున్నట్టు చెబుతున్నారు.

## కొత్త జాతీయ రహదారి ఏర్పాటుకు చర్యలు : ఎంపీ

(5వ పేజీ తరువాయి)

జంగారెడ్డిగూడెంలో స్టాఫ్ ఉండేలా ఎలెన్‌మెంట్ జాగ్రత్తగా చేయాలన్నారు. ఎంపీల్యాడ్స్‌తో చేపట్టిన 65 వివిధ అభివృద్ధి పనులకు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్తగా 175 సెల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు.

### రోడ్ల కాంట్రాక్టర్లతో పనులు చేయించలేరా?

మా నియోజకవర్గంలో రోడ్ల పనులు కాంట్రాక్టర్లు పూర్తి చేయడం లేదు. చాలామంది చేతులేత్తేశారు. చేయలేమని చెబుతున్నారు.వారిని మీరే ఏమి ప్రశ్నించలేరా? అనేక చోట్ల గత ప్రభుత్వంలో రోడ్లు, ఇతర పనులు జాప్యం చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎమ్మెల్యే చింతమనేని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వట్లూరు సీఆర్‌ఆర్ రెడ్డి కళాశాల వద్ద రైల్వే లైను వద్ద అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి, ఉంగుటూరు, కైకలూరు ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, కామినేని శ్రీనివాస్, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మానసిక భరోసానిద్దాం

» డీఎంహెచ్‌వో డాక్టర్ అమృతం


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ అమృతం

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): 'ఎయిడ్స్ వ్యాధిపై యువతకు అవగాహన, వ్యాధి అరికట్టడం, వ్యాధిగ్రస్తులకు మద్దతుగా నిలవడం' లక్ష్యాలుగా శుక్రవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి (ఏపీ సాక్స్/ డాప్‌క్యూ) ఆధ్వర్యంలో శుక్రవారం 5కే మారథాన్ రెడ్‌రన్ ర్యాలీని డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం ప్రారంభించారు. వట్లూరు సీఆర్‌ఆర్ మహిళా కళాశాల నుంచి ఏలూరు ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన మారథాన్ పరు గులో విద్యార్థులు, క్రీడాకారులు, అధికారులు, ఉద్యోగులు, వాకర్స్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ 5 కిలోమీటర్ల పరుగును కేవలం ఉదయపు వ్యాయామంగా పరిమితంచేయకుండా ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు మానసిక భరోసాగా నిలవాలని సూచించారు. సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు మాట్లాడుతూ హెచ్ఐవీ రోగులు వ్యాధి నిరోధక శక్తి పెంపుదలకోసం నిత్యం ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, వ్యాయామం చేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

### 5కే రన్ విజేతలు వీరే..

మారథాన్ 5కే రన్ పోటీ విజేతలకు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. బాలుర విభాగంలో ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పవన్, బాలికల విభాగంలో గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య శిక్షణ కళాశాల విద్యార్థిని ఆర్.నాగమణి, ట్రాన్స్‌జండర్ విభాగంలో సీహెచ్.సన్నిధిలకు ప్రథమ బహుమతులు లభించాయి. ద్వితీయ బహుమతులు బాలుర విభాగంలో జి.వెంకట లోకేశ్, బాలికల విభాగంలో కె.రమ్యదుర్గాభవాని, ట్రాన్స్‌జండర్ విభాగంలో సంయుక్తలకు లభించాయి. తృతీయ బహుమతులు బాలుర విభాగంలో ఆర్.దినేష్, బాలికల విభాగంలో ఎన్.స్వాతిలకు లభించాయి. ఇంటర్ బోర్డు ఆర్ఐవో యోహాన్, ఎన్‌సీడీ జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ నరేంద్రకృష్ణ, దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఆదిలింగం, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించిన టీడీపీ నాయకులు

## పోతునూరులో నోట్ పుస్తకాల అందజేత

దెందులూరు,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి):దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందించిన నోట్ పుస్తకాలను పోతునూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్‌బాబు, పార్టీ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ విద్యార్థులకు అందజేశారు. శుక్రవారం పోతునూరు జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎంతో కలిసి 250 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. దెందులూరు హైస్కూల్‌లో సొసైటీ అధ్యక్షుడు గారపాటి కొండయ్య చౌదరి, సర్పంచ్ యేసమ్మ, పెనుబోయిన మహేష్‌యాదవ్, సంపంగి తిలక్, యిప్పిలి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు విద్యార్థులకు పుస్తకాలు అందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనాలను పూర్తిచేయాలి

బుట్టాయగూడెం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను పూర్తిచేయాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం బుట్టాయగూడెంలో అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను సంఘాల నాయకులు సందర్శించి నిరసన తెలిపారు. రాష్ట్ర నాయకుడు ఈ.భూషణం మాట్లాడుతూ గతంలో టీడీపీ అధికారంలో ఉండగా కోటి రూపాయలతో పనులు ప్రారంభించి కొంతవరకు పూర్తిచేసి పనులు నిలిపివేశారని తెలిపారు. ప్రభుత్వాలు మారినా పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు చిత్తశుద్ధితో భవనాలు నిర్మించి ఏజెన్సీ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. నాయకులు కాకి నాని, టి.బాబూరావు, కె.పోతురెడ్డి, బన్నే వినోద్, టి.ప్రశాంత్, డి.ఆదిత్య పాల్గొన్నారు.


ఎంపీ నుంచి నియామకపత్రం స్వీకరిస్తున్న సర్పంచ్ నాగలక్ష్మి

## జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సభ్యురాలిగా అడపా నాగలక్ష్మి

కొయ్యలగూడెం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సభ్యురాలిగా రామానుజపురం సర్పంచ్ అడపా నాగలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ఎంపీ మహేశ్‌కుమార్ నుంచి నియామక ఉత్తర్వులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను సర్పంచ్ నాగవర్షిణి, పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు అభినందించారు.

## బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలపై శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులకు ఆర్‌బీఐ అనుబంధ సంస్థ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఆధ్వర్యంలో వర్కుషాప్ జరిగింది. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన, సురక్షబీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, తదితర కేంద్ర ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నీలాద్రి, పలు బ్యాంకుల మేనేజర్లు, ఐటీఐ ఇన్‌చార్జి ఇంద్రకుమార్ పాల్గొన్నారు.

## పోతునూరు సొసైటీ ఛైర్‌పర్సన్‌గా గాంధీ



చింతలపూడి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పోతునూరు సొసైటీ ఛైర్‌పర్సన్‌గా జనసేనకు చెందిన ఎస్.ఎస్.ఎన్.గాంధీ నియ మితుల య్యారు. సభ్యులుగా రాగం రాము, కంభంపాటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ గాంధీ మాట్లాడుతూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులందరికీ అందుబాటులో ఉంటానన్నారు. మండలంలో ఐదు సొసైటీలు ఉండగా నాలుగు సొసైటీలు టీడీపీ, ఒకటి జనసేనకు దక్కింది.

## వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు : ఏఎస్పీ


మాట్లాడుతున్న ఏఎస్పీ సూర్యచంద్రరావు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) :వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీతో వయోవృద్ధుల సంక్షేమ సంఘ సభ్యులు సమా వేశమై వినతిపత్రం సమర్పించారు. వృద్ధుల పట్ల జరుగుతున్న అమానుష ప్రవర్తనలు, వారి సంతానం ద్వారా జరిగే అఘాయిత్యాలు, చట్టాలు అమలులో ఉన్న లోపాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వారికి అన్ని విధాలా పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుల సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు. వృద్ధుల కోసం ప్రభుత్వం చేపట్టిన హక్కులను, చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కార్యకర్తలకు అండగా 'జనసేన పార్టీ' : వెంకటలక్ష్మి


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఘంటసాల వెంకటలక్ష్మి

పెదవేగి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి) : కార్యకర్తలు, వారి కుటుంబాల సంక్షేమానికి జనసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి అన్నారు. విజయరాయికి చెందిన పతివాడ సత్యనారాయణ జనసేన పార్టీ కార్యకర్తగా కీలకంగా ఉండేవాడు. అతడు పదినెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇద్దరు చిన్న పిల్లలతో భార్య వసంత ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఆమె శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అతడి చిత్రపటానికి నివాళుర్పించి, భార్య వసంతకు పార్టీనుంచి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించారు. ఆమె మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా జనసేన పనిచేస్తుందన్నారు. జనసేన నాయకులు మేడిచర్ల కృష్ణ, జె.రామ్‌చరణ్ తేజ, రామారావు, సురేష్, నరేష్, సీహెచ్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటింటి సర్వేల నుంచి విముక్తి కల్పించండి'

భీమడోలు,సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రధాన సమస్యలు, డిమాండ్‌లను పరిష్కరించాంటూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ కోరింది. ఈ మేరకు శుక్రవారం భీమడోలు ఎంపీడీవో పద్మావతిదేవికి వినతిపత్రంతో పాటు డిమాండ్‌లు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామంటూ హెచ్చరించారు. ఇంటింటికీ తిరిగి నిర్వహించే సర్వేలు ఇతర పనుల నుంచి విముక్తి కల్పించాలని, సెలవుదినాలు, ఆదివారాలు, పండుగ దినాలలో వీడియో కాన్ఫ రెన్సులతో పాటు బలవంతపు విధులు చేయి స్తున్నారని తమకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం లేదని, ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌లు, సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెనడీ ప్రసాద్, సచివాల యం ఉద్యోగులు అంబేడ్కర్, లక్ష్మీసుజన తదితరులు పాల్గొన్నారు.

## 'నేపాల్‌లో తెలుగు ప్రజలకు అండగా యువనేత లోకేశ్'

ఏలూరు రూరల్, సెప్టెంబరు 12, (ఆంధ్రజ్యోతి) : సంక్షోభ నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలుగు వారికి అండగా నిలిచి, వారిని సురక్షితంగా ఏపీకి రప్పించడంలో యువనేత మంత్రి నారా లోకేశ్ కృషి ఎనలేనిదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొనియాడారు. శుక్రవారం ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ తెలుగు ప్రజల పట్ల టీడీపీ చిత్తశుద్ధిని ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి లోకేశ్ చాటి చెప్పారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టడం కేంద్ర సహకారంతో సమన్వయంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరిని సురక్షితంగా రక్షించడానికి లోకేశ్ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లారన్నారు. నేపాల్‌లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా మాతృభూమికి తీసుకురావడంలో లోకేశ్ పాత్ర కీలకమన్నారు.

## పీఆర్ గూడెంలో 'కర్మయోగి కార్యక్రమం'

బుట్టాయగూడెం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పులిరామ్ముడుగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం కర్మయోగి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఇళ్లు, రహదారులు, ప్రజల ఆరోగ్య విషయాలు సమస్యలపై అధికారులు, నాయకులు చర్చించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏఎంవో కె.శిరమయ్య, ఓఎంటీ సీహెచ్‌డీ పొన్నారి, పీహెచ్ఎన్ సతీష్‌కుమార్, టీడీపీ నాయకుడు సున్నం నాగేశ్వరావు, సూర్యవివేక్, పీహెచ్‌సీ, సచివాలయం ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## 'బీసీలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి'

ఏలూరు రూరల్, సెప్టెంబరు 12, (ఆంధ్రజ్యోతి) : బీసీలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు పరచాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆర్నేపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సంఘ నాయకులు, ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్నేపల్లి తిరుపతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వెనుకడిన తరగతులపై బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల వలే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలన్నారు. తక్షణం జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పైడి వెంకట్రావు, సురేష్, ఏసు, పాపారావు, శ్రీను, పి.వెంకటేష్, కె.మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

## ముత్యాలమ్మకు సారె సమర్పణ


ముత్యాలమ్మకు సారె సమర్పణకు వెళ్తున్న మహిళలు

చింతలపూడి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : నగర పంచాయతీ వెలమపేటలోని ముత్యాలమ్మ ఆలయ 74వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి పలు రకాల స్వీట్లు, పండ్లు, వస్త్రాలతో సారెను భక్తులు సమర్పించారు. తొలుత ఆలయం వద్ద పూజలు జరిపి అక్కడి నుంచి పాతబస్టాండ్ ఏరియాలోని మరో ముత్యాలమ్మ ఆలయానికి వచ్చి అక్కడ పూజలు జరిపి తిరిగి ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయంలో సారెను అప్పగించారు.

● పోలవరం: పోలవరంలో స్థానిక జగన్నాథపేట వినాయకుని ఆలయ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ముగింపు సందర్భంగా శుక్రవారం భారీ అన్నదానం జరిగింది. సుమారు మూడువేల మందికిపైగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వహకులు అక్బర్ బాషా, షెహిన్షాబాషా, బుల్లబ్బులు, మీసాల రాంబాబు తదితరులు తెలిపారు.

### 22 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

జంగారెడ్డిగూడెం : శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి 22వ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఈనెల 22 నుంచి అక్టోబరు 4 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు టీవీఏ. రామతారకం, ఆలయ ప్రధాన అర్చకుడు మేడూరి నాగ వెంకటరమణ శర్మ తెలిపారు. సందర్భంగా శుక్రవారం ఉత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ, మహంకాళి రామ్మోహనరావు, వందనపు వెంకటేశ్వరరావు, కొనకళ్ళ సోంబాబు, దూబగుంట్ల బాపిరాజు, మాతు శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

● కామవరపుకోట : స్థానిక శ్రీలక్ష్మీహయగ్రీవ లలితాశ్రీ పీఠంలో ఈనెల 22 నుంచి అక్టోబరు 2 వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు పీఠం వ్యవస్థాపకులు సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు, సత్య శ్రీనివాసాచార్యులు తెలిపారు. శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు.



బహిరంగ ప్రకటన

[illegible]

W.G.District, Eluru Sub Division,Eluru Rural,Vankatapuram Panchayati Block No.3 Rajarajeswari Nagar in R.S.No. 477,478,479,481,487,488 439/2, 490/1 for an extant of flat No.55, 204Sq yards Vacent Site is Measured and Bounded by
East : 40 ft Road 36.0
South : Flat No 54 51.0
West : Flat No 44 36.0
North : Flat No 56 51.0

N.V.B.L.ఆచారి, అడ్వకేట్,
Cell: 94402 18126

## ఇంటర్వ్యూ..

### దెందులూరు సొసైటీలో 480 మంది ఖాతాదారులు

గారపాటి కొండయ్య చౌదరి
దెందులూరు సొసైటీ అధ్యక్షుడు



- దెందులూరు సొసైటీ బ్యాంక్ పరిధిలో ఏఏ గ్రామాలున్నాయి ?
  జవాబు: సొసైటీ పరిధిలో దెందులూరు, అలుగులగూడెం, అప్పారావుపాలెం, సత్యనారాయణపురం పరిధిలో 480 మంది ఖాతాదారులు
- రైతులకు రుణాలు అందించారా ?
  జవాబు : రూ.8 కోట్ల టర్నోవర్ ఉంది, ఈ ఏడాది రూ.2 కోట్ల రుణాలు అందించాం
- రైతులకు యూరియా కొరత ఉందా ?
  జవాబు: ముందస్తుగా దెందులూరు ఎమ్మెల్యే సహకారంతో 1,740 బస్తాలు వచ్చాయి. 200 బస్తాలు అందుబాటులో ఉన్నాయి.
- ఫిక్స్‌డ్ డిపాజిట్స్ ఎంత ఉన్నాయి ?
  జవాబు:బ్యాంక్ పరిధిలో 8 లక్షల వరకు ఉన్నాయి.
- మీ లక్ష్యం ఏమిటి ?
  జవాబు:దెందులూరు సహకార సొసైటీని ఉత్తమ సొసైటిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.

(ఆంధ్రజ్యోతి-దెందులూరు )


ఆలయంలో ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం కుటుంబ సభ్యులు

## శ్రీవారికి ఐటీడీఏ పీవో పూజలు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): చినవెంకన్న ఆలయాన్ని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం శుక్రవారం సందర్శించారు. ఆలయానికి కుటుంబసమేతంగా విచ్చేసిన ఆయన స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. దృష్టిలోపం ఉన్న ఈయన 2020 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి కాగా ప్రస్తుతం ఆయన తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసరుగా పనిచేస్తున్నారు. అర్చకులు ఆయనకు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి వేదాశీర్వచనం పలికి ప్రసాదాలను అందించారు.

## రైతులకు యూరియా అందించాలి

కుక్కునూరు, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా సరిపడ, సక్రమంగా అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వై.నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కుక్కునూరు ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండలంలో రైతులు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. పంట ఎదుగుదలకు అవసరమైన యూరియా లేకపోవడంతో పంట నష్టపోతామనే భయం, రైతుల్లో ఉందన్నారు. మండల కార్యదర్శి బుయ్యన శ్రీను, వై.సాయికిరణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగణపవరం సొసైటీ అధ్యక్షుడిగా 'గన్నిన'

బుట్టాయగూడెం, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): రెడ్డిగణపవరం సొసైటీ అధ్యక్షుడిగా అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గన్నిన సూర్యచంద్రరావు నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన నియామకపు ఉత్తర్వులు సొసైటీ కార్యదర్శికి శుక్రవారం అందాయి. గతంలో అల్లూరి రత్నాజిరావు సొసైటీ అధ్యక్షుడిగా పనిచేశారు.

## 200 మందికి కంటి వైద్య పరీక్షలు

పోలవరం, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి) : పోలవరం మండలం కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సొసైటీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సమస్యలతో ఉన్న 200 మందికి ఉచిత కంటి పరీక్షలు, కళ్ళజోళ్ళు పొందారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఏలూరు ఆశ్రం ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్టు సొసైటీ ఛైర్మన్ కొణతాల ప్రసాద్, దోనేపూడి దుర్గాప్రసాద్ తెలిపారు. తహసీల్దార్ బి.సాయిరాజు ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.



## కలిదిండి డిప్యూటీ తహసీల్దార్‌గా గీత



కలిదిండి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కలిదిండి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం.గీత శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చాట్రాయి నుంచి డిప్యూటేషన్‌పై ఇక్కడకి వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ శ్యామల, వీఆర్వోలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కైకలూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పల్లెవాడ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కొత్తలైన్ల నిర్మాణ పనుల కోసం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీబీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కైకలూరు మండలం పల్లెవాడ సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తలైన్ల నిర్మాణం, మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తామన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు గమనించాలని కోరారు.

## ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం: నాదెండ్ల

కాకినాడ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణపై ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు సివిల్ సప్లయిస్, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, రైతులు, పీఏసీఎస్ ప్రతినిధులతో సమావేశాలు నిర్వ హించారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ ఎలా సమర్థంగా చేయాలో మంత్రి వివరిం చారు. కాకినాడ, డాక్టరు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ధాన్యం సేకరణ లక్ష్యం నిర్దేశించారు. మొత్తం ఐదు జిల్లాల్లో 19.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు. దీనిలో అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్దేశించారు. జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో బీపీటీ 5204 వరి రకం ఎక్కువగా సాగు చేశామన్నారు. మెట్ట ప్రాంతంలో ఎంటీయూ 1262, 1224 రకాలను సాగు చేశామన్నారు. సన్నబియ్యం రకాల్లో యాభై శాతం వరకు మార్కెట్లోకి అమ్మకాలకు వెళుతుంద న్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రాజానగరం, రాజమండ్రి రూరల్‌లో సన్నబియ్యం రకాన్ని ఎక్కువ గా సాగు చేస్తున్నారని తూర్పుగోదావరి డీఎం గణేశ్ కుమార్ వెల్లడించారు. ఈ జిల్లాలో ధాన్యం సేకరణ కు కోటి 17 లక్షల గోనె సంచుల వరకు అవసరం ఉందన్నారు. రైస్‌మిల్లర్ల వద్ద 81 లక్షల గోనె సంచుల వరకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తుఫాన్లు వస్తే పం టలను రక్షించుకోవడానికి రైతులకు టార్పాలిన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచామన్నారు. కాకినాడ జిల్లా లో 6.25 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేస్తున్నట్టు వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్ వెల్లడించారు.

## పోతనపల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలి

చాట్రాయి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆది కర్మయోగి పథకాన్ని సద్విని యోగం చేసుకొని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పోతనపల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసుకోవాలని ఐటీడీఏ డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి రవి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం పోతనపల్లి గ్రామ సచివా లయం వద్ద గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు గ్రామసభ నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఇతర సదుపాయాలు గురించి తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రెయిన్లు, ఇతర సమస్యలపై ప్రజలు అధికారులకు తెలియజేశారు. ఎంపీటీసీ భారతి, ఐటీడీఏ అధికారి రాజేశ్వరి, ఎంఈవో-2 బ్రహ్మాచారి, ఏఈ రఘు, ఎంపీహెచ్‌వో నాగమణి, అంగన్వాడీ సూపర్‌వైజర్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు కైకలూరు విద్యార్థులు

కైకలూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అంగులూరు డైట్ కళాశాలలో 2025 కళాఉత్సవం జిల్లా స్థాయిలో కైకలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులు బృంద గానంలో మొదటి స్థానాన్ని కైవశం చేసుకున్నారు. శుక్రవారం కైకలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అలాగే అంగులూరులో జరిగిన ఈ పోటీల్లో చిత్రలేఖనం, కూచిపూడి నాట్య ప్రదర్శనలో కన్సొలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో కైకలూరు విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల ఎంఈఓలు డి రామారావు, శ్రీనివాసరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎన్. సుభాషిణి, విద్యాకమిటీ సభ్యులు వారిని ఘనంగా అభినందించారు. ఈ పోటీల్లో మొదటిస్థానం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. వీరికి గైడ్ టీచర్‌గా భాస్కర్ వరప్రసాద్ వ్యవహరించారు.

## బూరుగుగూడెం పీఏసీఎస్ ఛైర్మన్‌గా వెల్లంకి



చాట్రాయి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండ లంలోని బూరుగుగూడెం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా వెల్లంకి రాంబాబు(జనసేన)ను నియ మిస్తూ సహకార శాఖ అధికారులు శుక్రవారం ఉత్వర్వులు జారీ చేశారు. సభ్యులుగా టీడీపీకి చెందిన కాలసాని సూర్యనారాయణ, తేళ్ళూరి శేఖర్ నియమితులయ్యారు. తనను పీఏసీఎస్ అధ్యక్షుడిగా నియమించిన మంత్రి కొలుసు పార్థసారథి, నియోజ కవర్గ జనసేన సమన్వయకర్త బర్మా ఫణిబాబు, కూటమి నాయకులకు వెల్లంకి రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మొత్తం 7 పీఏసీఎస్‌లు ఉండగా, గతంలో 5 టీడీపీకి, ఒకటి జనసేనకు కేటాయించారు. ఇప్పుడు మిగి లిన ఒక పీఏసీఎస్ కూడా జనసేనకు కేటాయించారు.

## 17న విశ్వకర్మ జయంతికి తరలిరండి

చాట్రాయి, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి): అమరావతిలో ఈ నెల 17న జరిగే విశ్వకర్మ జయంతికి విశ్వబ్రాహ్మణులందరూ తరలిరావాలని జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకుడు అరిగే పిచ్చయ్యాచారి, మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు వంకిణి శివ నాగప్రసాద్ పిలుపునిచ్చారు. చాట్రాయిలో నాగ మోహనవర్మ గృహంలో శుక్రవారం జరిగిన మండల విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ 17న ఉదయం మండల కేంద్రాల్లో విశ్వకర్మ జయంతి జరుపుకొని, తరువాత అమరావతికి బయలుదేరా లని కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.


## పీఏఐతో పంచాయతీల సమగ్ర అభివృద్ధి : ఎంపీపీ

ముదినేపల్లి, సెప్టెం బరు 12 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల సమగ్ర అభివృద్ధి, పని తీరు, పురోగతిని అంచనా వేసేందుకు పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్సు (పీఏఐ)లు దోహదం చేస్తాయని ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీల కార్యదర్శులకు పీఏఐపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ గ్రామాల సమగ్రాభివృద్ధిపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పేదరిక రేటు, స్థానిక పాలనా సామర్థ్యంతోపాటు ప్రజోపయోగ కార్యక్రమాలను పీఏఐలు పరిగణలోకి తీసుకుంటాయన్నారు. ఎంపీడీవో వై.రామకృష్ణ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు పీఏఐ దోహదం చేస్తుందన్నారు. వైస్ ఎంపీపీ రాచూరి రాధా సుకన్య, డిప్యూటీ ఎంపీడీవో బి.అశోక్, మండల పరిషత్ కార్యాలయ ఏవో ఎంపీ రమణారావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శీలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విచక్షణా రహితంగా ఎరువులు వాడితే నష్టమే

ముసునూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విచక్షణా రహితంగా ఎరు వులు వాడటం వల్ల పంటలకు నష్టం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి ఎ.చాముండేశ్వరి అన్నారు. శుక్రవారం చింతలవల్లి, చెక్కపల్లి సొసైటీల్లో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అన వసరంగా అధిక మోతాదులో రసాయన ఎరువులు, యూరియా వాడటం వల్ల పంటలకు చీడపీడల ఉధృతి పెరిగి, దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టం కలుగుతుందన్నారు.

**బ్రాయిలర్ ధరలు**



| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 140, 149, 160 |
| చికెన్ విత్ స్కిన్ | 268 |
| చికెన్ స్కిన్‌లెస్ | 278 |

**నెక్ కోడి గుడ్డు ధర (100)**

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

## పంచాయతీ కార్మికుల తొలగింపుపై నిరసన



నిరసన తెలుపుతున్న నరసింహ

నూజివీడు టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును నిరసిస్తూ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ శుక్రవారం గొల్లపల్లి సచివాల యం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ అధికార పార్టీనేతల ఒత్తిడి వల్ల ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులను తొలగించటం దారుణమన్నారు. నాలుగు నెలలుగా జీతాలు లేకపోయినా పనిచేస్తున్న కార్మికులను ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. పంచాయతీపాలకవర్గ తీర్మానం లేకుండా తొల గించడం పై ఆయన ప్రశ్నించగా పాత కార్మికులనే కొనసాగించాలని పాలకవర్గం తీర్మానించడంతో ఆయన నిరసనను విరమించారు.

## 15 నుంచి గాలికుంటు వ్యాధి టీకాలు

### పోస్టర్ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ వినూత్న

నూజివీడు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్‌ను జీవాల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న అన్నారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణపై శుక్రవారం ఆమె పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ సెప్టెంబరు 15నుంచి అక్టోబర్ 15వరకు పశువుల్లో గాలికుంటు వ్యాధి రాకుండా ఉచిత టీకాలను అందించటం జరుగుతుందన్నారు. గ్రామా ల్లో నాలుగునెలలు పైబడిన ప్రతిపశువుకు టీకాను అందించాలని ఆమె సూచించారు. పశుసంవర్థక శాఖ ఉపసంచాలకులు జి.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకతాయిల ర్యాష్ డ్రైవింగ్.. వాహనదారుల పాట్లు



బైక్ పై ర్యాష్ డ్రైవ్ చేస్తున్న యువకులు

నూజివీడు టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి):మద్యం మత్తులో ఇద్దరు యువకులు ద్విచక్రవాహనం పై స్టంట్లు చేస్తూ శుక్రవారం హల్‌చల్ చేశారు. వీరు బండిపై చేసిన స్టంట్‌లతో స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం నూజివీడు - హనుమాన్ జంక్షన్ రోడ్డుపై గల పెట్రోల్ బంకు సమీపంలో ఇద్దరు యువకులు బైక్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ హల్‌చల్ చేశారు. ఇలాంటి యువకుల వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉంటుందని, వారి పై తక్షణ చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. మద్యం మత్తులో యువకులు బైక్‌లపై సంచరిస్తుండగా ఆ వాహనాలకు కనీసం నెంబర్ ప్లేట్లు సైతం ఉండటం లేదని, తక్షణం అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## పంట కాలువల్లోకి వ్యర్థాలు చేరనివ్వద్దు: కామినేని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

కైకలూరు, సెప్టెంబరు 12(ఆంధ్ర జ్యోతి): పంటకాలువల్లోకి నివాసగృహా ల్లోని వ్యర్థాలు చేరకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కైకలూరు మండల పరిషత్ కార్యాల యంలో జలవనరుల శాఖ, డ్రైనేజీ శాఖ, సాగునీటి సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా నియోజకవర్గంలోని అన్ని పంట, మురుగుకాలువలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ నిధులు రూ.2.5 కోట్లు వస్తే రూ.3 కోట్ల పనులు చేశామని కొన్ని డ్రైన్లకు కిలోమీటరుకు రూ.1.80 లక్షలు ఖర్చు అయితే ప్రభుత్వం ఇచ్చింది రూ.65 వేలు మాత్రమేనని అయినప్పటికీ డ్రెయిన్లు, పంటకాలువలను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఆధునిక యంత్రాలతో కాలువల్లోని చెత్తతొలగింపు పనులను నిర్వహిస్తామని అందుకు కావాల్సిన యంత్రాలను పూనె నుంచి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నీటి సంఘాల నాయకులు మాట్లాడుతూ సీబీ కెనాల్‌కు గుడ్లవల్లేరు నుంచి కాకరవాడ గ్రామం వరకు 7 కిలోమీటర్ల మేర పంటకాలువ గట్లను పటిష్ఠం చేయవలసి ఉందని అలాగే అనేకచోట్ల షట్టర్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. అలాగే కైకలూరు పంటకాలువలో నివాస గృహాల్లోని మురుగునీరు విడుదల చేస్తున్నారని వాటి నియంత్రణకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైతే ఎవరైనా అడ్డు తగిలితే కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, ఎంపీపీ అడవి కృష్ణ, టీడీపీ నాయకుడు బొర్రా చలమయ్య, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, జలవనరులశాఖ ఈఈ ఆంజనేయ ప్రసాద్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్‌బాబు, డీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

## కలిదిండి ఈవోపీఆర్డీగా మారుతీ ప్రసాద్

కలిదిండి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కలిదిండి ఈవోపీఆర్డీగా కె.మారుతీ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గన్నవరం మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మండల పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.

## రణభేరి పోస్టర్ల ఆవిష్కరణ

నూజివీడు టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన రణభేరి గోడపత్రికను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోతురెడ్డిపల్లి జడ్పీ పాఠశాల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి ప్రతి ఉపాధ్యాయుడు సంఘటితం కావాలని ఆయన పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బత్తుల అనురాధ, మండల అధ్యక్షుడు బొద్దుకోళ్ళ బాబూ రావు, కార్యదర్శి మల్లెల చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీఐటీయూ జిల్లా మహాసభలు

నూజివీడు టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ ఏలూరు జిల్లా 13వ మహాసభలను నూజి వీడు పీవీఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం నుంచి నిర్వహిస్తున్నట్టు, సభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ కోరారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రతి నిధుల సభ జరుగుతుందన్నారు. పెద్దగాంధీ బొమ్మ సెంటర్ నుంచి ప్రదర్శనగా బస్టాండు వద్దకు చేరుకుని బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బీజేపీ నూతన కార్యవర్గం

ఆగిరిపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె రంగారావు అధ్యక్షతన, మండల అధ్యక్షుడు సంగా రంగారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆగిరిపల్లిలో పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శులుగా జలసూత్రం శేషగిరిరావు, మొగతాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షు లుగా రెడ్డి రామారావు, తిరుమలశెట్టి వెంకట సత్య నారాయణ, బి. సత్యనారాయణ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా సొంగ దీనరాజు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా గుర్రం వెంకటేశ్వరమ్మ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా సత్తెనపల్లి రామయ్య, కోశాధికారిగా సుంకర శ్రీనివాసరావు, కార్యదర్శులుగా చోడవరపు నాగరాజు, జలసూత్రం వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా మట్టా సూరయ్య ఎన్నికైనట్టు తెలిపారు.

## మండవల్లిలో ఫ్రైడే.. డ్రైడే

మండవల్లి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): డెంగ్యూ, మలేరియా ప్రబలకుండా ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ ఎంపీ రెడ్డి పేర్కొన్నారు. మండవల్లిలో శుక్రవారం వైద్య సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. మురుగునీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, తద్వారా వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. ఇంట్లో వాటర్ ట్యాంక్ పైన మూతలు ఉండేలా చూసుకో వాలని, కూలర్, ఫ్రిజ్‌లో వాటర్ నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ వీర్రాజు, పలువురు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులు.. ఊట ధ్వంసం

చాట్రాయి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండ లంలోని చిన్నంపేటలో శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడిలో పరసా నాగేశ్వరరావును అదుపులోకి తీసుకొని, అతని వద్ద 50 లీటర్లు బెల్లం ఊట, 2 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నట్లు నూజివీడు ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు.

# ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన



ముదినేపల్లిలో ఉపాధ్యాయుల నిరసన

ముదినేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి): ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ చేపట్టిన నిరసన వారంలో భాగంగా శుక్రవారం ముదినేపల్లిలో ఫెడ రేషన్ నాయకులు, ఉపాధ్యాయులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బేతాళ రాజేంద్ర ప్రసాద్, ముదినేపల్లి మండల శాఖ అధ్యక్షుడు కృపాకర్, ప్రధాన కార్యదర్శి దండే వెంకటరత్నం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నారాయణదాసు తదితరుల ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు పలువురు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముదినేపల్లి తహసీల్దార్, విద్యాశాఖాధికారి కార్యాలయాల వద్ద ప్రదర్శన నిర్వహించారు.

**కైకలూరు:** ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం కైకలూరు మండలంలోని ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే విడుదల చేయాలని, 12వ పీఆర్సీ కమీషన్‌ను నియమించి ఐఆర్ ప్రకటించాలని అన్నిరకాల బకాయిలను చెల్లించాలని, ఈహెచ్ఎస్ పరిమితి రూ.25 లక్షలకు పెంచాలని తదితర డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు వి వెంకటరాజారత్నం, నంబూరి భాస్కరవర్మ, మర్ఫీ, బాలాజీ, పద్మాకర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**కలిదిండి:** ఉపాధ్యాయుల డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం కలిదిండిలో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు.

## రూట్లను పరిశీలించి బస్సులు నడుపుతాం

### ప్రజా రవాణాశాఖ అధికారి ఎస్‌కె షబ్నం

### ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆగిరిపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): "పల్లె చూడని వెలుగు" శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనంపై ఏలూరు జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి ఎస్‌కె షబ్నం స్పందించారు. ఆగిరిపల్లి మండలంలో నూగొండపల్లి, కలటూరు, పిన్నమరెడ్డిపల్లి, రాజవరం, చొప్పరమెట్ల గ్రామాలకు రోడ్లు బాగుండక సరైన ఆదాయం రానందున బస్సులను నిలిపివేయడం జరిగిందన్నారు. రూట్ల పై పరిశీలన జరిపి ప్రయాణికులకు బస్సు సౌకర్యం కలిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

ముదినేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం ప్రతినిధులు శుక్రవారం గురజ జడ్పీ హైస్కూల్‌లో ఎయిడ్స్ నిరోధక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ వ్యాధి వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సంస్థ ప్రతినిధి సిహెచ్.నాగలక్ష్మి తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ దురలవాట్లకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. హెచ్‌ఎం జె.సుజాత, తెలుగు పండిట్ ఈ.శ్యామల, ఏఎన్‌ఎం సుంపోనియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలు.. రూ.355.24 కోట్లు!

(5వ పేజీ తరువాయి)

పాటు ఇతర శాఖల్లోను బకాయిలు ఉన్నాయి. ఇదిలా ఉండగా స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘ నిధులు జమవుతున్నా విద్యుత్ బకాయిలు పేరుకు పోవడం గమనార్హం. ఇటీవల స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు విడుదల య్యాయి. ఆ నిధుల నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించా లని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కోరుతున్నారు. బకాయిలు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ జిల్లా ఉన్నతాధి కారులు చెబుతున్నారు. ప్రతి నెలా వసూలు చేస్తూనే ఉన్నామని, అధికంగా బకా యిలు ఉన్న సంస్థలకు నోటీసులు జారీ చేస్తున్నట్టు చెబుతున్నారు.

## కొత్త జాతీయ రహదారి ఏర్పాటుకు చర్యలు : ఎంపీ

(5వ పేజీ తరువాయి)

జంగారెడ్డిగూడెంలో స్టాప్ ఉండేలా ఎలైన్‌మెంట్ జాగ్రత్తగా చేయాలన్నారు. ఎంపీల్యాడ్స్‌తో చేపట్టిన 65 వివిధ అభివృద్ధి పనులకు త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్తగా 175 సెల్ టవర్లు ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు.

**రోడ్ల కాంట్రాక్టర్లతో పనులు చేయించలేరా?**

మా నియోజకవర్గంలో రోడ్ల పనులు కాంట్రాక్టర్లు పూర్తి చేయడం లేదు. చాలామంది చేతులెత్తేశారు. చేయలేమని చెబుతున్నారు.వారిని మీరే ఏమి ప్రశ్నించలేరా? అనేక చోట్ల గత ప్రభుత్వంలో రోడ్లు, ఇతర పనులు జాప్యం చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎమ్మెల్యే చింతమనేని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వట్లూరు సీఆర్ఆర్ రెడ్డి కళాశాల వద్ద రైల్వే లైను వద్ద అండర్‌పాస్ నిర్మా ణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమా వేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి, ఉంగు టూరు, కైకలూరు ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, కామినేని శ్రీనివాస్, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్ చొరవ అభినందనీయం

ముదినేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో జరిగిన అల్లర్లలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్న 215 మంది తెలుగు వారిని సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ రక్షించి రాష్ట్రానికి క్షేమంగా తీసుకురావడం హర్షణీయమని కైకలూరు నియోజక వర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. తెలుగు వారందరినీ వారి స్వస్థలాలకు చేర్చడంలో లోకేశ్ చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

## మంత్రిని కలిసిన బాలరావమ్మ ఆలయ, పీఏసీఎస్ కమిటీ సభ్యులు

ఆగిరిపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తోట పల్లిలోని దుగ్గిరాల బాలరావమ్మ ఆలయానికి నూతనంగా ఎన్నికైన కమిటీ, తోటపల్లి పీఏసీఎస్ కమిటీ సభ్యులు శుక్రవారం నూజివీడు టీడీపీ కార్యాలయంలో మంత్రి పార్థసారథిని మర్యాద పూర్వకంగా కలిసి కమిటీ ఛైర్మన్‌లుగా ఎంపిక చేసినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం, పీఏసీ ఎస్ సమస్యలను ఆయనకు వివరించగా, త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం బాలరావమ్మ కమిటీ ఛైర్మన్ అమ్మవారి జ్ఞాపికను అందచేశారు. ఆలయ ఛైర్మన్ మండవ రామకృష్ణ, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, నూజివీడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళలో కారం కొట్టి కర్రలతో దాడి

ముదినేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం కాకరవాడ గ్రామంలో ఓ మహిళ కళ్ళల్లో కారం కొట్టి కర్రలతో దాడి చేసిన ఘటన ఇది. గ్రామానికి చెందిన గుత్తా పద్మకుమారి గేదె గురువారం సాయంత్రం సరిహద్దుల్లో ఉన్న సుంకర సత్యవతి ఇంటి ఆవరణలోకి వెళ్ళగా ఇద్దరి మధ్య వివాదం ఏర్పడింది. దీంతో పద్మకుమారి గేదె పొరపాటున మీ ఆవరణలోకి వచ్చిందని, ఎందుకు అలా తిడుతున్నావని అనడంతో సత్యవతి పద్మకు మారి కళ్ళల్లో కొట్టి కర్రతో దాడి చేసింది. గాయపడిన పద్మకుమారిని కుటుంబ సభ్యులు గుడివాడ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రి నుంచి శుక్రవారం వచ్చిన సమాచారం మేరకు ముదినేపల్లి హెచ్‌సి రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాలువలో దూకి యువకుడి ఆత్మహత్య



సత్య ప్రకాష్ (ఫైల్)

గన్నవరం,సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య పుట్టింటికి వెళ్లిపోగా మనస్తాపం చెందిన ఆ యువకుడు పోలవరం కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్కూరు పోలీసుల వివరాల ప్రకారం.. నూజివీడు మండలం దిగవల్లికి చెందిన బత్తుల సత్య ప్రకాష్ (21) ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులో ఎన్నారై కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈదరకు చెందిన యువతి అదే కళాశా లలో బీటెక్ సెకండియర్ చదువుతోంది. వీరిద్దరి మధ్య ప్రేమ మొదలైంది. గతేడాది డిసెంబర్‌లో విజయవాడ దుర్గమ్మ ఆలయంలో ప్రేమ వివాహం చేసుకుని ఆగిరిపల్లి పోలీసులను ఆశ్రయించారు. అప్పుడు ఆ యువతి తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పి ఇంటికి తీసుకు వెళ్లారు. అప్పటి నుంచి సత్య ప్రకాష్ డిప్రెషన్‌లో ఉంటున్నాడు. శుక్రవారం విజయవాడ గుడికి వెళ్లి వస్తానని తండ్రి దగ్గర డబ్బులు తీసుకుని స్నేహితు డైన పృథ్వీతో కలసి బయలుదేరాడు. వాళ్లిద్దరు వీరపనేని గూడెం రాగా అక్కడ ఉన్న పోలవరం కాలువ వద్ద ఆపి కాలువలోకి సత్య ప్రకాష్ దూకేశాడు. నీటమునిగి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**దిగవల్లిలో విషాద ఛాయలు**

**నూజివీడు టౌన్:** పోలవరం కాలువలో యువకుడు దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో నూజివీడు మండలం దిగవల్లిలో విషాదఛాయలు అలుము కున్నాయి. గన్నవరం పోలీసులు సత్య మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించడంతో సత్య మృతదేహాన్ని దిగవల్లికి తీసుకువచ్చారు. గ్రామంలోని యువకులతో ఎప్పుడు చలాకీగా ఉండే సత్య గురువారం స్నేహితుడితో కలిసి వెళ్ళటం, వాహనంపై నుంచి నేరుగా కాలువలో దూకాడని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలు వెలికితీయాలంటూ గ్రామస్థులు, సత్య బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# కుమారులతో సహా తల్లి అదృశ్యం

ముదినేపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తల్లి దండ్రుల సంరక్షణలో ఉంటున్న ఓ మహిళ తన ఇద్దరు కుమారులతో సహా అదృశ్యమైన సంఘటన గురువారం సాయంత్రం ముదినేపల్లిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మచిలీపట్నానికి చెందిన బొర్రా పున్నారావుతో ముదినేపల్లికి చెందిన కుసుమకు 9 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు. ఏడాది క్రితం భర్త పున్నారావు చనిపోవడంతో కుసుమ తన పిల్లలతో కలిసి ముదినేపల్లిలోని తల్లి దండ్రుల వద్ద ఉంటున్నది. కుమారులు స్థానిక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. ఈ పరిస్థితుల్లో కుసుమ గురువారం ఉదయం మచిలీపట్టణం అత్తవారింటికి వెళ్ళి డ్వాక్రా సొమ్ము ఇచ్చి తిరిగి సాయంత్రం ముదినేపల్లి వచ్చేసింది. అదే సమయానికి కుమారులు స్కూలు నుంచి ఇంటికి రావడంతో కుసుమ పక్కింటికి వెళ్ళి తమ బంధువుల్లో ఒకరు ప్రమాదంలో చనిపోయారని అక్కడికి తన పిల్లలతో సహా వెళుతున్నానని ఈ విషయాన్ని తన తల్లి దండ్రులకు చెప్పమని తెలిపింది. అనంతరం తన కుమారులను తీసుకుని ఆమె ముదినేపల్లి నుంచి వెళ్ళిపోయింది. కొద్ది సేపటి తరువాత తల్లిదండ్రులు ఇంటికి వచ్చారు. ఇంటి వద్ద కుమార్తె, మనవళ్ళు లేకపోవడంపై ఆరా తీయగా పక్కింటి వారు కుసుమ చెప్పిన సమాచారాన్ని వారికి తెలిపారు. దీనిపై ఆరా తీయగా ఆమె బంధువుల ఇళ్ళకు వెళ్ళలేదని తెలిసింది. దీంతో కుసుమ ఆచూకీ కోసం తండ్రితో సహా కుటుంబ సభ్యులు కూడా పలు చోట్ల వెతికినా ఆమె ఆచూకీ లభ్యంకాలేదు. దీంతో కుసుమ తండ్రి వంకా నాగముని శుక్రవారం తమ కుమార్తె, మనుమళ్ళు అదృశ్యమైన సంఘటనపై ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి హెడ్‌కానిస్టేబుల్ రామారావు దర్యాప్తు చేస్తున్నారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 11868

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234